

కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 21, జూన్ 2025 16 పేజీలు


అధిక ఫీజులతో అవస్థలు

ప్రైవేటు పాఠశాలల ఇష్టా రాజ్యం



# బాబోయ్ ఫీజులు..

**ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు లక్షలలో ఫీజులు**

**ఒక్కొక్క పాఠశాలకు ఒక్కొక్క రకం ఫీజులు**

**జిల్లాలో 276 ప్రైవేట్ స్కూల్స్**

**కరువైన అధికారుల నియంత్రణ**

**లబోదిబో మంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రైవేట్ పాఠశాలల్లో ఇష్టా రాజ్యాంగ అధిక ఫీజులు వసూలు చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం గురుకుల పాఠశా లలు కస్తూరిబా, బీసీ వెల్ఫేర్, మైనార్టీ తదిత పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధిస్తారని వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలలో జాయిన్ చేస్తుండగా ఇదే అదునుగా ప్రైవేటు పాఠశాలలు ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తూ లక్షలలో ఫీజులు దండుకోవడంతో ఈ వ్యవహారాన్ని ని నియంత్రించే వారే లేర అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

16వ పేజీలో...

## పాఠశాలలో మౌలిక వసతులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



16వ పేజీలో...

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

16లో





















# వర్షం కోసం రైతుల ఎదురుచూపులు

**-చినుకు పడదు... చింత తీరదు**

**-ఖరీఫ్ సీజన్‌పై కమ్ముకున్న కరువు మేఘాలు**

**-చినుకమ్మ, వాన చినుకమ్మ నేల చిన్నబోయే చూడు బతుకమ్మ**

**-మేఘాల మీద దాగిండిపోకమ్మ ఆగమేగాల మీద నీవు రావమ్మ**

**-కంటిమీద కునుకు లేదమ్మ పల్లె కన్నీరు పెడుతుంది చూడమ్మ**

**-కరుణించి ఒకసారి రావమ్మ మాకష్టాలెన్నో తీరునమ్మ**

నర్సంపేట- ప్రభాతవార్త:

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెలరోజులు గడుస్తున్నప్పటికి ఆశించిన మేరకు వర్షాలు కురియక పోవడం ఒక ఎత్తు అయితే, మిట్ట ఎండకాలం లాగా ఎండలు దంచికొడుతుండటంతో రైతులు వానచినుకుల కోసం నిత్యం ఆకాశం వైపు చూస్తున్నారు. ఎండలు కొట్టాల్సిన సమయంలో అడపదడుప కొట్టిన వర్షాలకు రైతులు ఆగమేగాల మీద దుక్కులు చదును చేసి పత్తి విత్తనాలు నాటారు. మరికొంత మంది వేరుశనగ, మొక్కజొన్న విత్తనాలు వేశారు. మే చివరి వారంలో కురిసిన



స్వల్ప వర్షాలకు విత్తనాలు మొలకెత్తాయి కాని గత 20 రోజుల నుండి ఒక చెనుకు కూడా రాలక పోవడంతో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వేసిన పంటలు మొలకెత్తి నీటి కోసం తల్లడిల్లుతున్నాయి. మృగశిర కార్తిలో వర్షాలు పడుతాయనే నమ్మకంతో రైతులు పంటలు సాగు చేస్తే ఇప్పటి వరకు ఒక వర్షం కూడా పడుక పోవడంతో పంటలను రక్షించుకోవడం కోసం రైతులు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. కొంత మంది రైతులు బావుల క్రింద వేసిన పంటలను రక్షించుకునేందుకు పాట్లు పడుతుండగా వర్షంపై ఆధారపడిన తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వర్షాలు కురియాల్సిన సమయంలో బగబగ మండే సూర్యడి వేడితో విపరీతమైన ఎండలు కొడుతుండటంతో ప్రజలు తట్టుకోలేని పరిస్థితి కనిపిస్తుంది. ఈ పరిస్థితి మరో పదిరోజులు కొనసాగితే ఖరీఫ్ సీజన్‌పై రైతులకు ఆశలు పోతున్నాయి. నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా రైతులు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ముందస్తుగానే పంటలను సాగు చేశారు. డివిజన్ వ్యాప్తంగా అన్ని రకాల పంటలను సుమారు రెండు లక్షల విస్తీర్ణంలో సాగు చేశారు. ప్రధానంగా వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ పంటలను సాగు చేస్తారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వేరుశనగ, మొక్కజొన్న, పత్తి పంటలను సాగు చేస్తుంటారు. ఈ సంవత్సరం కూడా ఎప్పటిలాగే రైతులు పంటలను సాగు చేశారు. కాని ఆశించిన మేర ఒక్క వర్షం కూడా ఇప్పటి వరకు కురియలేదు. చెరువులు, బావులు, కుంటలు, ఎండిపోయాయి. ప్రతి రోజులు రైతులు వర్షం కోసం ఆకాశం వైపే చూస్తు కాలం వెల్లదీస్తున్నారు. ఇప్పటికే ఒక్కో రైతు ఎకరా భూమిలో సాగు చేసేందుకు విత్తనాలు, దుక్కి చదునుకు సుమారు రూ.15 నుంచి 20 వేలు ఖర్చు చేశారు. తీవ్ర వర్షాభావం వల్ల మొలిసిన మొక్కలు ఎండిపోవడంతో తిరిగి రెండోసారి విత్తనాలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పత్తి విత్తనాల ప్యాకెట్లకు ప్రభుత్వం గతంలో కంటే కొంత రేటు పెంచడం వల్ల ఈ సారి రైతులపై ఆర్థిక భారం పడింది. దీనికి తోడు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పత్తి విత్తనాలను వ్యాపారస్తులు బ్లాక్‌లో అధిక ధరలకు విక్రయించారు. రూపాయలు 850 ఉన్న ప్యాకెట్‌ను రూ.1000, 1200 లకు విక్రయించారు. అయినప్పటికి రైతులు వెనుకాడకుండా విత్తనాలను కొనుగోలు చేశారు. మొదట ఊరించిన రుతు పవనాలు, మొకం చాటేసి నెలరోజులు గడుస్తుండటం వల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతుంది. ప్రతి రోజు వ్యవసాయ బావుల వద్ద పంటలను రక్షించుకోవడం కోసం భగీరథ ప్రయత్నాలు చేస్తూనే వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా వర్షాలు కురిస్తే వ్యవసాయ పనులు సాగు అవుతాయనే ఆశతో రైతులు ఉన్నారు.

## రైతు భరోసా నిధుల జమపై రైతుల్లో ఆనందం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



వానకాలం సాగును పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలా ల్లో 1,09,034 మంది రైతులకు 114 కోట్ల 43 లక్షల 75 వేల 762 రూపాయలు నేరుగా రైతుల ఖాతాలలో జమ జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ నిధుల ద్వారా సాగు పనులను వేగవంతం చేయడానికి రైతులు సన్నద్ధమవుతున్నారన్నారు. రైతులు ఈ నిధులు తన ఖాతాలోకి చేరినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వం చూపుతున్న కృషికి రైతాంగం స్పందిస్తూ సాంత్వనను వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా నిధుల జమతో టింగు టింగు మంటున్న రైతుల సెల్‌ఫోన్లురాష్ట్ర ప్రభుత్వ రైతు భరోసా నిధులు జమతో రైతుల్లో ఉత్సాహం వెల్లివిరుస్తోంది. సాగు సీజన్ ప్రారంభానికి ముందు రైతు భరోసా నిధులు నేరుగా రైతుల ఖాతాల్లో జమ కావడంతో రైతులు ఆనందోత్సాహాలతో మునిగిపోయారు. ప్రతి రైతు సెల్ ఫోన్‌కి నిధులు జమ బ్యాంక్ మెసేజ్ రావడంతో టింగు టింగు మంటున్నాయి. మనకు ప్రభుత్వం తోడుంది అనే భావనతో వ్యవసాయ పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలు తీర్చుకునేందుకు రైతులు మొగ్గుతున్నారు. వ్యవసాయ భవిష్యత్తు పట్ల ఆశావహంగా ఉన్నారని రైతులు తెలిపారు. ప్రభుత్వం తరపున అన్నదాతలకు మద్దతుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమం రైతుల జీవితాల్లో ఆర్థిక భద్రతను తీసుకొస్తుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మత్తుపదార్థాల అక్రమ రవాణాపై నిఘాపెంచాలి

**- అనుమానిత ప్రదేశాల్లో తనిఖీలు చేపట్టాలి**

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మత్తుపదార్థాలు సమాజాన్ని భ్రష్టు పట్టించకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నార్కోటిక్స్ (మత్తు)పదార్థాల నియంత్రణపై తీసుకుంటున్న చర్యలను సంబంధిత కమిటీ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాజాన్ని భ్రష్టుపట్టించే మత్తుపదార్థాల అక్రమరవాణాపై నిఘాపెంచాలని, అనుమానిత ప్రదేశాలలో తనిఖీలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లాలో రైల్వే, బస్‌స్టేషన్‌లలో విస్తృత తనిఖీలు చేపట్టాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. వైద్యపరంగా మత్తు వినియోగించడంలో తప్పనిసరిగా ప్రిస్క్రిప్షన్ ఉండాలని వైద్యుల అనుమతి లేనిదే విక్రయాలను చేపట్టరాదని డ్రగ్స్ పర్యవేక్షక అధికారులను ఆదేశించారు. పాఠశాలలో కళాశాలల్లో మాదకద్రవ్యాలపై కార్యకలాపాలు చేపట్టి యువతకు విస్తృతంగా అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులకు తెలియజేశారు. ఈనెల 26వ తేదీ అంతర్జాతీయ యోగాదినోత్సవం పురస్కరించుకొని పోస్టర్లు, కరపత్రాలతో విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. నాషా ముక్త్ భారత్-2020 ఆగస్టు




15న ప్రారంభించబడినందున, దేశంలోని అన్ని జిల్లాల్లో అమలు చేస్తూ నాషాముక్త్ భారత్ అభియాన్ కార్యకలాపాలను ఉన్నత విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయ ప్రాంగణాలు పాఠశాలలపై దృష్టి సారించిందని తెలియజేశారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని ఎదుర్కోవ డానికి, వికలాంగులు, సీనియర్ సిటిజన్లు, లింగమార్పిడి వ్యక్తుల సాధికారత శాఖ ఖిమిషన్ పరివర్తనఖి కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఎన్ఎంబి కింద అవగాహన కార్యకలాపాలను నిర్వహించడానికి కమ్యూనిటీ విద్యావేత్తలను నియమించిందన్నారు. జూన్ 26న "అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేకదినోత్సవం" సందర్భంగా, మాదకద్రవ్యాల దుర్వినియోగంతో సంబంధం ఉన్న ప్రమాదాలు, వ్యక్తులు, సమాజాలపై వాటి హానికరమైన ప్రభావాల గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వశాఖ జూన్, 2025 మాసానికి సూచనాత్మక కార్యకలాపాల జాబితాను ప్రతిపాదించి నిర్వహించిన కార్యకలాపాలను ప్రతీరోజు సమీక్షిస్తూ చర్యలు తీసుకుంటున్నదన్నారు. నాషాముక్త్ భారత్ అభియాన్ కింద జిల్లాస్థాయిలో వారం రోజుల కార్యకలాపాల కోసం శాఖ సమగ్ర ప్రణాళికను రూపొందించిందని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఐజీఎఎన్‌బి), ప్రహరీ క్లబ్‌లు, సంబంధిత జిల్లాల్లోని కమ్యూనిటీ విద్యావేత్తలతో సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. వ్యసనంతో సంబంధం ఉన్న తీవ్రమైన ప్రమాదాల గురించి అవగాహనతో పాటు విద్యను ప్రోత్సహించే వివిధ ప్రభావవంతమైన కార్యకలాపాలలో కమ్యూనిటీని చురుకుగా పాల్గొనేలా చేసి లక్ష్యంగా పెట్టుకోగా ఈ కార్యకలాపాలు పాల్గొనేవారికి పదార్థ దుర్వినియోగం యొక్క ప్రమాదాల గురించి అవగాహన కల్పించడమే కాకుండా ఆరోగ్యకరమైన, మాదకద్రవ్య రహిత వాతావరణాన్ని సృష్టించే దిశగా సమిష్టి చర్యను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్యం, విద్య, మహిళలు, శిశు సంక్షేమం, పోలీసుశాఖ ఈరంగంలో పనిచేస్తున్న సంస్థలవంటి శాఖల ప్రతినిధులతో జిల్లాస్థాయి నాషాముక్త్ అభియాన్ కమిటీలు జిల్లాల్లో అభియాన్‌ను నడిపించడానికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందువల్ల మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రాధాన్యతా క్రమంలో కార్యకలాపాలను చేపట్టడానికి జిల్లా స్థాయి నాషా ముక్త్ అభియాన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జూన్ 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు చేపట్టే కార్యకలాపాలను వివరిస్తూ జిల్లా స్థాయిలో కమిటీ సమావేశము 21వ తేదీన అంతర్జాతీయ యోగా సందర్భంగా క్రీడలు నిర్వహణ 22వ తేదీన మాదకద్రవ్యాల ప్రభావిత ప్రాంతాల్లో అవగాహన కొరకు వర్క్‌షాప్‌లు, సెమినార్లు స్కూల్స్‌లోనూ కాలేజీల్లోనూ ఏర్పాటు చేయనున్నామన్నారు. అలాగే 23వ తేదీ మొక్కలు నాటడం కార్యక్రమంలో విద్యార్థులను పాల్గొనేలా చేయడం 24వ తేదీన సోషల్ మీడియా క్యాంపెయిన్ ఉంటుందని టీవీలలో లోకల్‌చానల్స్ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టడం జరుగుతుందని 25 వ తేదీన స్కూల్ సెండ్ కాలేజీలలో కాంపిటీషన్, స్ట్రీట్ ప్లే వంటివి చేపట్టనున్నామన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన కొరకు స్లొగన్స్ పై కాంపిటీషన్ నిర్వహిస్తామని అన్నారు 26వ తేదీన అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం చేపట్టి స్లొగన్స్ ర్యాలీలు నిర్వహించడం సంతకాలు సేకరణ ముఖ్య అతిధులచే ప్రసంగాలు సాంస్క ృతిక కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీవో గోపిరామ్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిని ఫ్లోరెన్స్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజయ్య, ఇంటర్ విద్యఅధికారి జితేందర్‌రెడ్డి, ఏసిపి భీమ్ శర్మ, వైద్య శాఖ అధికారి మల్లికార్జున్‌రావు, ఎక్సైజ్ అధికారిని అనిత, డ్రగ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తుపదార్థాలపై అవగాహన కలిగి ఉండాలి

**- విద్యార్థులకు డ్రగ్‌ఫ్రీ ఇండియా స్కీమ్‌పై అవగాహన**

**- సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్**

*జనగామ టౌన్, జూన్ 20 ప్రభాతవార్త :*



విద్యార్థులు మత్తుపదార్థాలపట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ సూచించారు. శుక్రవారం జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ నల్సా యొక్క డిఏడబ్ల్యూఎన్ (డాన్) డ్రగ్ ఫ్రీ ఇండియా స్కీమ్-2025పై జనగామ జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ రోడ్డులోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు ఎలా తయారవుతాయి, అవి మనుషులపై ఎలాప్రభావం చూపుతాయి, వాటికి యువత ఎలా బానిసలు అవుతారు, మాదకద్రవ్యాలు అమ్మేవారు చిన్నపిల్లలను ఎలా టార్గెట్ చేస్తున్నారు, వారిని ఏ విధంగా బానిసలను చేస్తున్నారు అనే విషయాలపై విపులంగా విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని, ఏ విధములైన తినే వస్తువులను తీసుకోరాదని, ఎవరిని నమ్మవద్దు అన్నారు. మాదకద్రవ్యాలు చాక్లెట్స్ రూపంలో గానీ, స్టిక్కర్స్ రూపంలో గానీ ఏరూపంలోనైనా ఉండవచ్చునని, జాగ్రత్తగా ఉండాలన్నారు. సెల్ఫోన్లను వాడవద్దన్నారు. ఇంటర్నెట్ వాడకం ఈవయసులో వాడరాదన్నారు. అపరిచితుల బండ్లపై లిఫ్ట్ ఇస్తాను అంటే వెళ్ళవద్దని, ఈవిషయంలో బాలికలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. చెప్పిన మాటలు విని వారితో వెళ్ళవద్దని, కిడ్నాప్‌అయ్యే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా ఇక్కడ చెప్పిన విషయాలు ప్రతీ ఒక్కటికూడా మీ స్నేహితులకు బయట అందరికి మీరుకూడా తెలియచేయాలని, అలా తెలియచేయడం వల్ల మాదకద్రవ్యాల వినియోగం తగ్గుతుందన్నారు. డ్రగ్స్ కొనేవారు లేకపోతే అమ్మేవారు ఉండరని, అప్పుడే డ్రగ్స్ వాడకంలేని దేశం అవుతుందన్నారు. సదస్సులో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్‌తోపాటు పాఠశాల హెచ్‌ఎం వి.కృష్ణమూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు ఎండి.అప్సర్, ఎన్.కనకయ్య, పీఎల్‌వి శేఖర్ పాల్గొన్నారు.

## జిల్లాకు రెండు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నియోజకవర్గాలలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను(ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని, ఇందులో భాగంగా జిల్లాలోని జనగామ నియోజకవర్గానికి అలాగే స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గానికి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు మంజూరయ్యాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, అందులో భాగంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏటీసీ లను ఏర్పాటు చేస్తుందన్నారు. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ ఐటీఐలో ఎన్‌సీవీటీ అనుమతించిన ఇండస్ట్రీ 4.0ట్రేడ్స్ ఆధారంగా యువతకు ఆధునిక నైపుణ్యశిక్షణ అందించేందుకు టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ భాగస్వామ్యంలో ఈ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను స్థాపించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఏటీసీ సెంటర్ల ద్వారా శిక్షణ పూర్తిచేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఐటీఐ (పారిశ్రామిక శిక్షణ సంస్థలు)ను ఎటీసీ (అడ్వాన్స్డ టెక్నాలజీ సెంటర్)లుగా అప్‌గ్రేడ్ చేసిందన్నారు. ఈ కేంద్రాలలో శిక్షణ పొందిన తర్వాత, యువత తమ సొంత కంపెనీలను కూడా ఏర్పాటు చేసుకోవచ్చున్నారు.

## రైతుల ఫార్మర్ రిజిస్ట్రేషన్ పరిశీలన

*దుగ్గొండి, జూన్ 20, ప్రభాతవార్త*



మండలంలోని వెంకటాపురం, మల్లంపల్లి గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ రైతు భరోసా కొత్త దరఖాస్తులను నర్సంపేట ఏడిఎ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి రైతుకు ఒక యూనిక్ ఐడిని ఇస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు దీనిని అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. సీఎం కిసాన్ లబ్ధిదారులకు విడుతల వారిగా లబ్ధి పొందుటకు ప్రమాణికంగా ఫార్మరిజిస్ట్రేషన్‌లో నమోదు తప్పకుండా చేస్తూ కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు జారి చేసిందన్నారు. రైతులందరు ఫార్మరిజిస్ట్రేషన్ త్వరితగతిన నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో మాధవి, ఏఈవో వైజయంతి, రాజేష్, రైతులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

*దుగ్గొండి, జూన్ 20, ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు బైగాని వీరస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఇదే గ్రామానికి చెందిన బూరుగు అశోక్ తల్లి వెంకటమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. మృతుల కుటుంబాలను కుమారుడు బైగాని రఘును శుక్రవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా ఇదే గ్రామానికి చెందిన కక్కెర్ల సారయ్య అనారోగ్యంతో బాదపడుతుండగా పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నాయకులు కామిశెట్టి ప్రశాంత్, కూస రమేష్, గుండెకారి రంగారావు, యాదగిరి సుభాకర్, గుండెకారి రవికుమార్, తొగరు వెంకటేశ్వర్లు, కక్కెర్ల ప్రమోద్‌కుమార్, ఎండి. అక్బర్‌పాష, చంద్రగిరి రమేష్, ఆరెల్లి నాగరాజు, శంకేషి మణి, యాదగిరి మధు, కూస సుమన్, సాంబరాజు రాములు, పులి రమేష్, నగనబోయిన తిరుపతియాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభ్యగం

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి**

*నల్లబెల్లి, జూన్ 20, ప్రభాతవార్త*



ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభగ్యంగ వెల్లివిరుస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నందిగామ, రేలకుంట, ముచ్చింపుల, మూడుచెక్కలపల్లి గ్రామాలలో ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు మంజూరి పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు భూమిపూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం అందేలా కృషి చేస్తానని ఆయన హామి ఇచ్చారు. ఈ ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని ఆయన గుర్తు చేశారు. మోసపూరిత వాగ్ధానాలను నమ్మి గత ప్రభుత్వంలో మోసపోయామని అలాంటి మోసాలకు తావివ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా గృహ నిర్మాణ పథకం అమలు చేస్తామన ఆయన పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో ఇందిరమ్మ గృహ నిర్మాణం వల్ల ఆనందోత్సవాలు విరజిల్లుతున్నాయని ఆయన పేర్కొన్నారు. వీరి వెంట పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్‌గౌడ్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ పథకాలు

*చెన్నారావుపేట, జూన్ 20, ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్ అన్నారు. మండలంలోని అమీనాబాద్ తండాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామిలు నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయన్నారు. అలాగే నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అమీనాబాద్ గ్రామాభివృద్ధి ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. దశల వారిగా అర్హులైన వారందరికి అభివృద్ధి ఫలాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డా.బాలకృష్ణ, ఎంపిడివో శ్రీవాణి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు రవి, మాజీ సర్పంచ్ జాటోతు స్వామి, రాములు, జాటోతు రఘు, జాటోతు ఈర్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలు నిరుపేదలకు వరం

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*దుగ్గొండి, జూన్ 20, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాలు నిరుపేదలకు వరంలాంటిదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని తొగర్రాయి గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ గృహాలకు భూమిపూజ చేసి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు అందేవిధంగా చేస్తామన్నారు. ప్రతి గృహ లబ్ధిదారుడు గృహాలను త్వరగా పూర్తి చేసి బిల్లులు పొందాలన్నారు. నాణ్యత ప్రమాణాలు లోపించకుండా నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరుచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, ఎంపిడివో డా.అరుందతి, ఎంఆర్వో రాజేశ్వర్‌రావు, ఎంపివో శ్రీధర్‌గౌడ్, డా.శారద, పంచాయతీ కార్యదర్శి వాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగరావు, మాజీ సర్పంచ్ హింగోలి రాజేశ్వర్‌రావు, దంజ్యానాయక్, రామారావు, రాస చేరాలు, ఆవుల నర్సింహారెడ్డి, భరత్‌రెడ్డి, వేముల ఇంద్రదేవ్, కూర రాజేష్, సక్కుబాయి, పొగాకు వెంకటేశ్వర్లు, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఆశ్రి సొసైటీ చేయూత

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :*



ఆశ్రి సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పూర్ణకిషోర్ కుమార్తె పూర్వికా రామ్ మొదటి పుట్టినరోజు సందర్భంగా మండలంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. మండలంలోని చిన్న మెట్ పల్లి గ్రామంలోని విద్యార్థులకు రూ. 35వేలతో 782 నోట్‌బుక్కు, 400 పెన్సిల్స్, 100 పెనన్నులు, 200 షార్పనర్లు, 200 ఇరేసర్లు అందజేశారు. పాఠశాల పిల్లలకు విద్యా పట్ల ఆసక్తిని కలిగించేందుకు, చదువు కొనసాగించేందుకు ప్రోత్సాహం ఇచ్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించ బడిందని, గత సంవత్సరం కూడా ఇదే విధంగా సేవా కార్యక్రమాలు ఆశ్రి సొసైటీ చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంది రెడ్డి తిరుపతి రెడ్డి, పంచిరి విజయ్, భూమేష్ రెడ్డి, సమీర్ రెడ్డి, లక్ష్మణ్,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కిషన్, పిస్కే రమేష్ లు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం పట్ల హర్షం

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలోని 1 కోటి 49 లక్షల ఎకరాలకు పెట్టుబడి సాయంగా 70 లక్షల మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతులందరి ఖాతాల్లో నిధులను జమ చేయడం పట్ల టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వర్షాకాలం సీజన్ లో తొలకరి ప్రారంభమై వ్యవసాయ పనులు ముమ్మరమైన తరుణంలో తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది మంది అన్నదాతలు వర్షాకాలం పంట ఖరీఫ్ సీజన్ కింద పెట్టుబడి సాయం కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న రైతు భరోసా ఆర్థిక సహాయం పథకం కింద సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులను జమ చేయడంతో రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి స్పష్టమైందని శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు. అర్హులైన రైతులందరికీ ఖాతాల్లో ఒక్క సీజన్ కు ఎకరానికి 6 వేల రూపాయల చొప్పున నిధులను రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడంతో అన్నదాతల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతోందనీ,ఈ నిధులను విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ కూలీ ఖర్చులు వంటి వంట పెట్టుబడి అవసరాలను తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

## ఎమ్మెల్యే సతీమణి వర్ధంతి సందర్భంగా పండ్ల పంపిణీ

*మల్యాల, ప్రభాతవార్త చొప్పదండి*



ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూప దేవి ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించి అనంతరం శుక్రవారం మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులను అందజేశారు, అంతేకాకుండా రాజారంలో గల వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు ఫలహాలను స్నాక్స్ అందజేశారు, కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనగరం తిరుపతి ,సింగల్ విండో చైర్మన్ తొట్ల చంద్రశేఖర్, నాయకులు మ్యాక లక్ష్మణ్, బండి రవి గౌడ్ , మిలిటరీ శ్రీనివాస్ బకాసెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు

## పెద్దమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

*కోరుట్ల, ప్రభాతవార్త :*



పట్టణంలోని ఐలాపూర్ రోడ్లో గల శ్రీ పెద్దమ్మ ఆలయంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు, అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పోగుల ఉమా లక్ష్మీ మ్రాజం, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో అభివృద్ధి పనులకు భూమి పూజ

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :*

కోరుట్ల మండలంలోని నాగులపేట గ్రామంలో నాగులపేట మాజీ సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి తన స్వంత నిధులు రూ. ఐదు లక్షలతో నిర్మించబోయే ప్రహరీ గోడ, టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన



కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ భూమి పూజ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శిశు మందిరం పాఠశాల కు టెలివిజన్ బహుకరణ

**కోరుట్ల, ప్రభాతవార్త :** లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవ దుర్గ ఆధ్వర్యంలో శిశు మందిరం పాఠశాలకు టెలివిజన్ బహుకరణ చేశారు. మహిళా లయన్స్ క్లబ్ అయిన కోరుట్ల కోటి నవ దుర్గ వారి ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం క్లబ్ అధ్యక్షురాలు లయన్ పోతని శ్రీ లత స్వయంగా పాఠశాలకు వచ్చి ఆన్డైడ్ టెలివిజన్ ను అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు లయన్ పోతని శ్రీలత మాట్లాడుతూ ఇలాంటి శిశు మందిరాలు ఎంతో అభివృద్ధి చేయాలని, వీటిలో చదువులతో పాటు మన దేశ సంస్కృతి సంప్రదాయాలతో బాటు దైవ భక్తి మరియు దేశ భక్తి కూడా నేర్పిస్తారని మన దేశానికి ఉత్తమ పౌరులను అందించడంలో ఎంతో ముందుంటారన్నారు. లయన్స్ క్లబ్ మాజీ జిల్లా గవర్నర్ లయన్ అనంతుల శివ ప్రసాద్ మాట్లాడుతూ సదావారం తో కూడిన విలువలు కూడిన విద్యను అందిస్తూ శిశు మందిరాలు ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతూ దేశ అభివృద్ధిలో భాగం చేస్తున్నారని కొనియాడారు. రెండవ ఉప జిల్లా గవర్నర్ గా ఎన్నికైన లయన్ గుంటుక చంద్ర ప్రకాశ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, ఎంతో మంది ఉన్నత విద్యావంతులను, దేశ భక్తులను తయారు చేస్తున్న ఇలాంటి పాఠశాలలకు మా వంతు బాధ్యతగా భవిష్యత్లో కూడా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి, ప్రస్తుత పాఠశాల సలహా సమితి సహ సంయోజకులు ప్రస్తుత లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ అయిన పోతని ప్రవీణ్ కుమార్, జోన్ చైర్మన్ ఆడెపు కమల, మాజీ జోన్ చైర్మన్ అల్లాడి శోభ, జిల్లా నాయకులు మరో పూర్వ విద్యార్థి లయన్ అల్లాడి ప్రవీణ్ ,మాజీ రీజనల్ చైర్మన్ ఆడెపు మధు, కాబోయే రీజినల్ చైర్మన్, పూర్వ విద్యార్థి లయన్ గుంటుక సురేష్ బాబు, మహిళా లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్ష కార్యదర్శులు లయన్ వనపర్తి రమ్య, లయన్ కుందారపు ప్రేమలత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నీలి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.







## వ్యవసాయ అధికారులకు రివ్యూ మీటింగ్

*కోరుట్ల రూరల్, ప్రభాత వార్త :*



జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో కోరుట్ల డివిజన్ స్థాయి లో వ్యవసాయ అధికారులకు రివ్యూ నిర్వహించారు. డిఏఓ భాస్కర్ యూరియా అమ్మకాల గురించి మాట్లాడుతూ రైతు యొక్క భూమి వివరాల ప్రకారం, రైతు ఒకటవ దఫా కి సంబంధించి మాత్రమే యూరియా ఇవ్వాలన్నారు. లారీ వచ్చిన వెంటనే గోదాములో దింపి ఈ పాస్ ద్వారా మాత్రమే యూరియా అమ్మకం జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఎ దండ రమేష్, మల్లాపూర్ ఏఓ లావణ్య, కోరుట్ల ఏఓ నాగమణి, ఇబ్రహీంపట్నం ఏఓ రాజ్ కుమార్, కథలాపూర్ ఏఓ యోగితా,మెట్టుపల్లి ఏఓ దీపిక లు పాల్గొన్నారు.

## ప్రజా మరుగుదొడ్లను శుభ్రపరిచిన పారిశుద్ధ కార్మికులు

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :*



100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏకీన్నూర్ దగ్గర గల టాయిలెట్ ను శుభ్రపరిచారు. మున్సిపాలిటీలో విధులు నిర్వహించే ఆటో డ్రైవర్లు తమ రోజు వారి విధులు ముగిసిన తరువాత 100 రోజుల క్యాంపెయిన్ లో భాగంగా కోరుట్ల పట్టణంలోని ఏకీన్నూర్ బస్టాండ్ వద్దన్న పబ్లిక్ టాయిలెట్ వద్దకు వెళ్లి దానిని స్వయంగా శుభ్ర పరచి బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధించాలని, పబ్లిక్ టాయిలెట్ ఉపయోగించాలి అని నినాదాలు చేశారు. ఈ క్యాంపియన్ భాగంగా కోరుట్ల పట్టణంలోని ప్రజలు, పరిసర ప్రాంతాల నుంచి కోరుట్ల పట్టణానికి వచ్చేటువంటి ప్రజలు పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్లను ఉపయోగించుకుని కోరుట్ల పట్టణాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన లేని పట్టణంగా మార్చడం కొరకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ , ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మహేష్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇబ్రహీంపేటలో ఎన్ ఎస్ పీ భూముల సర్వే

*హాలియా ప్రభాతవార్త జూన్ 20*

అనుముల మండలంలోని ఇబ్రహీంపేట గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఎన్ఎస్పి భూములను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలతో శుక్రవారం సర్వే చేపట్టారు. సుదీర్ఘకాలంగా ఈ భూములపై కొనసాగుతున్న సర్వే ఉత్కంఠకు శుక్రవారం తెరపడింది. ఇబ్రహీంపేట గ్రామంలో ఉన్న ఎన్ఎస్పి భూములపై గత కొంతకాలంగా సాగుతున్న చర్చకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సర్వే చేపించి ఉత్కంఠకు తెరదించారు. ప్రభుత్వ భూములను సర్వే చేసే సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలగ కుండా హాలియా సీఐ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ సర్వేలో హాలియా ఇన్చార్జి తహశీల్దార్ రఘు, ఆర్ ఐ నవీన్ కుమార్ పలువురు సర్వేయర్లు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం పట్ల పరిశుభ్రత పైన పట్టింపెలేని కాంగ్రెస్ సర్కార్

రాయికల్ ప్రభాతవార్త:

ఈరోజు రాయికల్ పట్టణంలోని పలు వార్డులు సందర్శించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ గారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కెసిఆర్ గారి పాలనలో సంక్షేమం అభివృద్ధి తో పాటు ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా పని చేస్తే, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిందని అన్నారు. సానిటేషన్ మీద కనీసం శ్రద్ధ కూడా ఈ ప్రభుత్వానికి లేదని అన్నారు.కవితక్క గారి కృషి వల్లే రాయికల్ గ్రామ పంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పాటు అయిందని అన్నారు కవితక్క గారి వల్ల రాయికల్ పట్టణ అభివృద్ధి చెందిందని,కల్వకుంట్ల కవితక్క గారు నిజామాబాద్ ఎంపీగా ఉన్నప్పుడు రాయికల్ పట్టణ అభివృద్ధి కోసం మంజూరు చేసిన 25 కోట్ల రూపాయలలో ఇంకా రెండున్నర కోట్ల రూపాయల మిగిలి ఉండడంతో ఆ మిగిలిన





నిధులతో పట్టణంలోని అసంపూర్తిగా ఉన్న రోడ్లు మరియు డ్రైనేజీలను పూర్తి చేయాలని అన్నారు.డ్రైనేజీ లేక వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధులు బాధపడుతున్నారని వెంటనే డ్రైనేజీలు రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి ప్రజలను సీజనల్ వ్యాధుల నుండి కాపాడాలని అన్నారు. ఇప్పుడున్న అసమర్థత సీఎం వల్ల తెలంగాణ అభివృద్ధి కుంటుపడిందని అన్నారు.వారి వెంట రాయికల్ పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కో ఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదయ శ్రీ నాయకులు మహేష్ గౌడ్ తిరుపతి ప్రశాంత్ రావు రామ్ చంద్ర వినోద్ ప్రసాద్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలి

## జిల్లా స్థాయి రెండవ పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలి అని ఆదేవిధంగా న్యాయ నిరూపణ జరగాలంటే సరైన,అధారాలు, నేర దర్యాప్తు చాల కీలకమైనదని జిల్లా ఎస్పి అశోక్ కుమార్







అన్నారు.డిజిపి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి జిల్లా స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఎస్పి ప్రారంభించారు. ఈ డ్యూటీ మీట్ లో పోలీస్ అధికారులు నిరంతరం నిర్వహించే విధులకు సంబంధించి వివిధ విభాగాలో పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్,హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్, బాంబ్ డిస్పోజల్, పోలీస్ జాగిల విభాగంలో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ విభాగాల్లో, ఫోటో మరియు వీడియో గ్రఫీ విభాగాల్లో పోటీలను నిర్వహించబడుతాయి. ఈ పోటీల్లో విభాగాల వారిగా రాణించిన వారిని జోనల్ స్థాయిలో నిర్వహించబడే పోలీస్ డ్యూటీ మీట్ ఎంపిక చేయడం జరుగుతుంద అని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ... సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందన్నారు. అదేవిధంగా పోలీసు నైపుణ్యాలను ప్రదర్శించడానికి, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానిక చక్కని వేదిక అన్నారు. ఈ యొక్క డ్యూటీ మీట్లో ఉత్తమ ప్రతిభ చూపాలని అన్నారు. జాతీయ స్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ విజేతలకు మంచి గుర్తింపు వుంటుందని అన్నారు. ప్రతిభ చూపిన వారికి రాష్ట్రాలు,జాతీయ స్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ కు వివిధ ప్రాంతాల నుండి పోలీసు అధికారుల మధ్య మరింత సహకారం, ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. సంక్లిష్టమైన కేసులు పరిష్కరించడానికి దోహదపడుతుందన్నారు. పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని మరియు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీలు వెంకటరమణ,రఘు చందర్,రాములు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, రఫీ ఖ ా న ్ , శ్రీధర్, సుధాకర్, కరుణాకర్, రవి, సురేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు మరియు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూసేకరణ పునరావాసం పనులు వేగవంతం చేయాలి

## అధికారుల సమన్వయంతో పని చేయాలి జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

భూసేకరణ పునరావాసం పనులు అధికారులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారునీటి పారుదల శాఖ అధికారులతో మరియు భూసేకరణ అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ లో సాగునీటి సమస్యలు ఉండకూడదు. జగిత్యాల జిల్లాలో వివిధ స్థాయిలలో పెండింగ్ లో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ మరియు పునరావాసం పనులని వేగవంతంగాపూర్తి చేయాలని సంబంధిత రెవెన్యూ మరియు ఇరిగేషన్ అధికారులకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. ధర్మపురి



లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ భూసేకరణ , మరియు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు సంబంధించిన పెండింగ్ పనులతో పాటు ఇతర ప్రాజెక్టుల కింద ఉన్న మిగిలిన భూసేకరణ పనులని సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. వర్షా కాలం భారీ వర్షాలు కురవక ముందే అన్ని కాలువల రిపేర్ మరమ్మతు పనులని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టరు బి. ఎస్.లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ , జిల్లా ఇరిగేషన్



అధికారి, రమేష్ మరియు ఈ ఈ లు, డీ ఈ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# సి.ఎస్.కు మెగా పెన్షనర్ల మెమోరాండం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

కేంద్రప్రభుత్వం లోకసభలో ఇటీవల ఆమోదించుకున్న పెన్షన్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని కోరుతూ రాష్ట్రపతికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా మెగా మెమోరాండంను రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో గురువారం సమర్పించినట్లు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో మెగా మెమోరాండం లో పేర్కొన్న అంశాలను పెన్షనర్లకు వివరించారు. ఆ బిల్లును రద్దు చేయడానికి సుదీర్ఘ ఉద్యమాన్ని సాగించడానికి సంసిద్ధంగా ఉండాలని హరి ఆశోక్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు వేల్ముల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల అశోకరావు,కే.సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,మహిళా కార్యదర్శిబి.కరుణ, ఉపాధ్యక్షురాలు విజయ లక్ష్మి,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,ధర్మపురి అధ్యక్షుడు కే.గంగాధర్,రాయికల్ అధ్యక్షుడు వై.వేణుగోపాల్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు ప్రోత్సాహకము అందించాలి

రాయికల్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు నాలుగు రుపాయలు లీటర్ ఒకటికి ఇస్తామని ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో జమ చేయలేదు. గత ప్రభుత్వం కూడా జమ చేయకుండా ఈ ప్రభుత్వం కూడ విస్మరి స్తున్నారు. పశువుల దాన ఖర్చులు అధికంగా పెరిగి రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదు. చాలా యువత ముందుకొచ్చి డైరీ ఫామ్ నిర్వహిస్తూ స్వయం ఉపాధి పొందుతూ ఉన్నారు. కాని పాల ఉత్పత్తి వ్యయానికి తగ్గట్టు ధరలు లేక నష్టపోయిన రైతులకు అప్పులు మిగిలి పోయేట్టు న్నాయి త్వరగా ఇన్సెంటివ్స్ విడదల చేసి పాల రైతులను ఆదుకోవాలని మెక్కొండ రామరెడ్డి కోరుతున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జగిత్యాల్ జడ్పీ మాజీ చైర్మన్ దావా వసంత

రాయికల్ ప్రభాతవార్త :



రాయికల్ మండలంలోని ముటాపెల్లి, చింతలూరు ఒడ్డే లింగాపూర్, రామాజీపేట్ మరియు కుమ్మరిపెల్లి గ్రామాల్లో పలు ఆత్మీయ కుటుంబాలను నాయకులతో కలిసి పరామర్శించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ గారు.వారి వెంట రాయికల్ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్, పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్, కో ఆర్డినేటర్ తరగ శ్రీధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదయ శ్రీ, మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి, నాయకులు రామపతి రావు,ప్రశాంత్ రావు,రంజిత్,లక్ష్మణ్,వేణు,మహేష్ గౌడ్,గంగారాం,రాకేష్, అంజయ్య, సంతోష్ రావు,సత్యం గౌడ్,రామ్ రెడ్డి,బేతి లక్ష్మ రెడ్డి,రవీందర్ రావు, ధారావత్ శ్రీను,అనుపురం రవి,శంకర్ నాయక్,రజినీకాంత్,ఈదుల లక్ష్మణ్,హరీష్,గంగారెడ్డి,సంజీవ్ రెడ్డి, అజయ్,నవీన్,తిప్పి రెడ్డి,నరేష్, రఘు అజర్ ట్పీపు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూకపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో స్థల పరిశీలన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా నూకపల్లి అర్బన్ కాలనీలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ పాఠశాల ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్ సి) కోసం శుక్రవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ స్థల పరిశీలన నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ – "ఇళ్లను కేటాయించిన లబ్దిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలి. అంగన్వాడి, పాఠశాల, ఆరోగ్య కేంద్రం వంటి సదుపాయాల ఏర్పాటుతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుబాటులోకి వస్తాయి" అని పేర్కొన్నారు.స్థల పరిశీలన సమయంలో కలెక్టర్ సంబంధిత అధికారులతో చర్చించి, అవసరమైన ప్రణాళికలను రూపొందించి, పనులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డబుల్ బెడ్‌రూమ్ పీడీ ప్రసాద్, ఇంజినీరింగ్ ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

మెట్ పల్లి,(ప్రభాతవార్త:




మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో మెటుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ మండల అధ్యక్షుడు నేరేళ్ల శ్రీనివాస్ ఆత్మకూర్ లో కంటి వైద్య పరీక్షలు నిర్వహించాలని లయన్స్ క్లబ్ వారిని కోరడంతో..లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం రేకుర్తి హాస్పిటల్ వైద్యులచే కంటి పరీక్షలు చేశామని వారు తెలిపారు.ఈ శిబిరంలో సుమారు 300 మంది కంటి వైద్య శిబిరానికి హాజరవగా..ఇందులో 50 మందికి ఆపరేషన్ అవసరం ఉన్న వారికి లయన్స్ క్లబ్ నుండి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి రేకుర్తి హాస్పిటల్ కు పంపించడం జరిగిందని,ఆపరేషన్ చేసిన అనంతరం తిరిగి ఆత్మకూర్ గ్రామం కు ఉచితంగానే బస్సులో తీసుకు వస్తామని క్లబ్ సభ్యులు పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ కంటి వైద్య పరీక్షలు చేయించుకొని లబ్ధి పొందాలని,అదేవిధంగా సంవత్సరం ఆరు సార్లు కంటి వైద్య శిబిరం, రెండుసార్లు గుండె వైద్య శిబిరం చేస్తామని, ఇటీవల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేశామని పట్టణ గ్రామీణ ప్రజలు అత్యధిక మంది సద్వినియోగం చేసుకున్నారన్నారు.పట్టణ గ్రామీణ ప్రజలు లయన్స్ క్లబ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్, సెక్రెటరీ గుండా రాకేష్ ,క్యాషియర్ నాంపల్లి వేణు గోపాల్,వెల్ముల శ్రీనివాసరావు, మర్రి భాస్కర్,ఆల్ రౌండర్ గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామంతో దేహదారుడ్యం

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్.

మెట్ పల్లి,(ప్రభాతవార్త:



నేటి యువత నిత్యం వ్యాయామం పట్ల శ్రద్ధ వహించాలని, వ్యాయామంతో దేహదారుడ్యం పెంపొందడంతో పాటు,మానసిక పునరుత్తేజానికి దోహదపడుతుంది అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.మండలంలోని వెల్లుల్ల,వేంపేట గ్రామాల్లో ఓపెన్ జిమ్ లను ఎమ్మెల్యే సంజయ్ శుక్రవారం ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాల్లో యువత సన్మార్గంలో పయనించాలని,నిరుద్యోగ యువత ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకుని,ఉపాధి మార్గాలు రూపొందించుకోవాలని పేర్కొన్నారు.అలాగే ఓపెన్ జిమ్ ల నిర్మాణానికి బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ లు దామోదర్ రావు,సురేష్ రెడ్డిల నిధులు రూ. పది లక్షలతో నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి,నాయకులు నల్ల తిరుపతి రెడ్డి,ఎలాల దశరథ్ రెడ్డి,పాక నర్సయ్య,నల్ల భూమరెడ్డి,తిపిరెడ్డి రమేష్ రెడ్డి, కొట్టాల శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శులు మెరుగు అశోక్ గౌడ్,చెదలు నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ వంద శాతం పూర్తి

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** మారుమూల ప్రాంతమైన ములుగు జిల్లాలో రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ వంద శాతం పూర్తి చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్.మహేందర్ జి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ (జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సన్న బియ్యం) ప్రజా పంపిణీ వ్యవస్థ చౌక ధరల దుకాణాల ద్వారా ఈ నెల ఒకటవ తేదీన ప్రారంభించడం జరిగినది. చేసి రాష్ట్రంలో ములుగు జిల్లా ముందంజలో ఉందని అన్ని శాఖల అధికారులు సమన్వయం తో రేషన్ కార్డు దారులకు ఇబ్బందుల కలుగకుండా రేషన్ సన్న బియ్యం లబ్దిదారులకు100 శాతం పంపిణీ చేయడం జరిగినదని ఓ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## స్వర్ణకారులకు అండగా ఉంటూ.. సమస్యలు పరిష్కరిస్తా

నూతన అధ్యక్ష కార్యవర్గానికి సన్మానం.

ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** స్వర్ణకారులకు అండగా ఉంటూ,సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణ స్వర్ణకార సంఘం నూతన అధ్యక్షుడు వంగల మహేష్,ప్రధాన కార్యదర్శి తోగిటి విద్యాసాగర్,ఉపాధ్యక్షుడు శ్రీపాద సతీష్,సహాయ కార్యదర్శి కలికోట లక్ష్మణ్ లను ఎమ్మెల్యే సంజయ్ పట్టణంలో శుక్రవారం సన్మానించారు.ఈ సందర్భంగా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వంగల మహేష్ స్వర్ణకార సేవా భవనం నిర్మాణానికి నిధుల మంజూరికి సహకరించాలని ఎమ్మెల్యే కు విన్నవించగా..ఎమ్మెల్యే సుముఖత వ్యక్తం చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఆభరణాల తయారీ పనులు లేకపోవడంతో స్వర్ణకారుల చేతి వృత్తి కనుమరుగై పోతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని,సమస్యల గూర్చి తనను నేరుగా సంప్రదించాలని ఎమ్మెల్యే సంజయ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే సంజయ్ ను స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గం ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, వెండి బంగారు వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి వంగల మహేందర్, ఉపాధ్యక్షుడు బిజ్జరపు భూమేశ్వర్, గాలిపెల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇండ్లు నిర్మిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే.

కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ షాకీర్ సిద్దికి.



**మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :** గతంలో పేదవారిక రోటి, మకాన్ అని మాజీ ప్రధాని దివంగత నేత ఇందిరాగాంధీ నినాదించి పేద ప్రజలకు ఉచితంగా బియ్యాన్ని అందించి. ఇండ్లను నిర్మించి ఇచ్చిందని ఇందిరాగాంధీ స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇందిరమ్మ పేరుతో ఇండ్లను మంజూరు చేస్తుందని. పేదవారికి ఇండ్లు నిర్మించే ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకీర్ సిద్ధికి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అర్బన్ కాలనీలో పేద ప్రజలకు మంజూరైన 25 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి షాకీర్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు దివ్య, ఏ ఈ లు తిరుపతి, శరత్, ఇంజనీర్ జాకీర్, సోయబ్, కాంగ్రెస్ నాయకులు మురళి, ఇరుగదిండ్ల శ్రీనివాస్, లక్ష్మమ్మ, లడ్డు, రాములు,

## ఆత్మకూర్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా రమేష్

మెట్ పల్లి,(ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మకూర్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా పుర్రె రమేష్ ను శుక్రవారం గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈసందర్భంగా గ్రామస్తులు గ్రామంలో సమావేశమై సంవత్సర కాలానికి గ్రామ అభివృద్ధి కోసం కార్యవర్గాన్ని నియమించడం జరిగింది.ఈసందర్భంగా నూతన గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానని తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామానికి చెందిన అన్ని కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ముత్యంపేటలో ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ

మల్లాపూర్: (ప్రభాతవార్తజూన్20



మండలంలోని ముత్యంపేటలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి భూమి పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిబంధనల ప్రకారం లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు. లబ్ధిదారులు ఎవరికి కూడ ఎలాంటి రూపాయలు ఇవ్వవద్దని అన్నారు.ఎవరైనా అధికారుల పేరు కానీ, నాయకుల పేరు కాని చెప్పి డబ్బులు అడిగితే నేరుగా నాకు ఫోన్ చేయండి అని జలపతి రెడ్డి అన్నాడు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అల్లూరి మహేష్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ వాకిటి భూమారెడ్డి,అల్లూరి శ్రీనివాస్ రెడ్డి,కొముల రాజారెడ్డి,బొల్లం రఘువర్ధన్, ముసుకు శ్రీనివాస్ రెడ్డి,తేలు సాయికుమార్,బొల్లం పవన్,సుద్దాల ఆశన్న,వాకిటి వెంకటరెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సాహిత్యకు ఉన్నత చదువులకై రూ. 50 వేల అందజేత

హుజురాబాద్ టౌన్, (ప్రభాత వార్త:

శుక్రవారం హుజురాబాద్ మండలంలోని సింగాపూర్ జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన కొండి సాహిత్యకు ఉన్నత చదువుల కోసం 50 వేల రూపాయలను వేద



భారతి విద్యాపీఠం వ్యవస్థాపకులు కూర్మాచలం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యలో ప్రతిభ చూపిన పిల్లలకు చేయూతనివ్వడానికి వేదభారతి విద్యాపీఠం ముందుకు రావడం గొప్ప విషయమని అన్నారు. విద్యాపీఠంలో స్థాపించిన స్కూల్ అసిస్టెంట్ కూర్మాచలం వెంకటేశ్వర్లు అభినందనీయుడని అన్నారు. అనంతరం విద్యాపీఠం వ్యవస్థాపకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యను మరింత మందికి దగ్గరికి చేర్చడానికి విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులకు ఆర్థికంగా చేయూతనివ్వడం ద్వారా భావి భారత పౌరులను తయారు చేయడం కోసం వేద భారతి విద్యాపీఠమును స్థాపించామని అన్నారు. దాతల సహకారంతో చదువులో ప్రతిభ కనబరిచిన వారికి భవిష్యత్తు కోసం తాము సహకరిస్తామని అన్నారు. ఈ విద్యా సంవత్సరం కూడా పలువురికి ఆర్థికంగా చేయూతనివ్వడానికి ముందుకు వస్తావని అన్నారు. సాహిత్య కు ఆర్థిక చేయూతనివ్వడం పట్ల వెంకటేశ్వర్లను పలు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రశంసించారు.

## హుజురాబాద్ కు ఏటిసి సెంటర్ మంజూరు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గానికి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్(ఏటిసి) ను ప్రభుత్వం మంజూరు చేసింది. రాష్ట్రంలో మొత్తం 46 ఏటిసి సెంటర్లను ప్రభుత్వం మంజూరు చేయగా అందులో హుజురాబాద్ కూడా ఉంది. కాగా హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వం నుండి విద్యాపరంగా ఒక సంస్థను ఏర్పాటు చేయాలని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి




తీసుకెళ్లారు. కాగా రాష్ట్రంలో 46 ఏటిసి కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించడానికి సంకల్పించగా అందులో హుజురాబాద్ ఉండడం పట్ల ఈ ప్రాంత యువకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. హుజురాబాద్ ప్రాంత యువకుల నైపుణ్యం పెంచడానికి ఉపయోగపడే ఏటిసిని ప్రభుత్వం మంజూరు చేయడం పట్ల ప్రణవ్ బాబు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

గంభీరావుపేట, ప్రభాతవార్త

:దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని మండల బిజెపి అధ్యక్షుడు కూడె రమేష్ అన్నారు. శుక్రవారం వికసిత్ భారత్ సంకల్ప లో భాగంగా గంభీరావుపేట మండలం ముచ్చర్ల, లింగన్నపేట గ్రామాలలో కేంద్ర ప్రభుత్వ పరిపాలనపై ప్రచారం నిర్వహించారు. దేశంలో ఎలాంటి స్కాములు లేకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్షేత్రస్థాయిలో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించి పేదల సంక్షేమానికి 11 ఏళ్లుగా సేవలం దిస్తున్నారని ప్రజల్లోకి తీసుకెళ్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మండల స్థాయిలో పోటీ చేసే భాజపా అభ్యర్థులు గెలుపొందుకు ప్రతి ఒక్కరూ సంసిద్ధం కావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు గడపగడపకు



వివరించాలని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు డాక్టర్ సత్యనారాయణ, కోకన్వీనర్ నాగరాజు గౌడ్, నాయకులు దుర్గేష్ యాదవ్, రాకేష్, శ్రీనివాస్, నర్స గౌడ్, కృష్ణ, మహేష్ యాదవ్, శంకర్ రెడ్డి, భూమలింగం, మహేందర్ రెడ్డి, దేవేందర్ యాదవ్, పుల్యా నాయక్, శ్రీనివాస్ చారి, నర్సింలు, నవీన్, రాజు, స్వామి లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



# ఎల్లలు దాటిన ఊరిపై తరగని మమకారం

గంభీరావుపేట: ప్రభాతవార్త:



ఎల్లలు దాటిన ఊరు పై తనకున్న మమకారం తరగలేదు. ఉన్నత చదువులు అభ్యసించి విదేశాల్లో స్థిరపడిన అమ్మమ్మ ఇంటి లో పెరిగిన పల్లెను మరువలేదు. అత్యున్నత స్థాయికి ఎదిగి, రాణిస్తున్నా వీలు కలిగినప్పుడు అమ్మమ్మ ఉన్న ఊరికి సేవ చేస్తున్నాడు. గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన సిరిసేని శ్రీధర్ రెడ్డి అమెరికాలో స్థిరపడ్డాడు. పెరిగిన ఊరు అమ్మమ్మ పై మమకారంతో ఆలయ, గ్రామ అభివృద్ధికి చేయూత అందిస్తున్నాడు. అమ్మమ్మ తాత పెద్ది రాజవ్వ వెంకయ్యల జ్ఞాపకార్థం ఎంతో ప్రాచుర్యం పొందిన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 1,01,116 శుక్రవారం విరాళంగా అందజేశారు. అందజేశారు. గతంలో గజ స్తంభాల నిర్మాణానికి 25 వేల రూపాయలను అందించారు. విదేశాల్లో ఉండి గ్రామానికి విచ్చేసిన శ్రీధర్ రెడ్డి ని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎన్నారై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పెరిగిన ఊరుకు ఎంత సేవ చేసిన తక్కువే అన్నారు. తక్కువైనను గ్రామస్తుల సహకారంతో ఆలయ అభివృద్ధికి తనకు తోచినంత సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తానన్నారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేసేందుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. సన్మాన కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మణిదీప్ రెడ్డి, కావ్య కమిటీ సభ్యులు రామచంద్రం లతోపాటు తదితరులు పాల్గొన్నారు

# మండలంలో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ

ఇండ్లువీర్నపల్లి ప్రభాత వార్త:



మండలంలో అర్హులైన బడుగుబలహీన వర్గాల పేద ప్రజలందరికి కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ పెదప్రజల సొంతింటి కలను నెరవేరుస్తుందని మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ అన్నారు మండల కేంద్రంలో శుక్రవారం రోజు లెంకల సురేష్ కు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాంలో మంజూరైనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మండల ఎంపిడిఓ వాజిద్ భూమి పూజ చేశారు కార్యక్రమంలో వీర్నపల్లి గ్రామశాఖ అధ్యక్షులు,ఏ ఎం సి డైరెక్టర్ చంద్రమౌళి, జోగుల మంజుల కాంతయ్య,సమల్ల సతీష్,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీరా రాజు నాయక్,కారోబార్ శ్రీనివాస్,కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

# మహిళలకు,చిన్నారులకు అండగా భరోసా కేంద్రాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



లైంగికదాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటి నుంచి కేసు ట్రయల్ కు వచ్చే వరకూ,పరిహారం ఇప్పించేవరకూ భరోసా సెంటర్ అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ బి గితే మహేష్ అన్నారు.సిరిసిల్ల పట్టణ పరిధిలోని శ్రీనగర్ కాలనిలో ఉన్న భరోసా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ బి గితే మహేష్ శుక్రవారం సందర్శించి లైంగిక,భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్లో కల్పించే న్యాయ సలహాలు,సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు,మహిళ వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకుని వారికి వైద్యుడు, సైకాలజిస్టు, న్యాయాధికారి,పోలీసులు న్యాయ సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో భరోసా కేంద్రం పని చేస్తుందని అన్నారు. బాధితులు రాగానే ఎవరి పరిధిలో వారు పనిచేస్తూ సత్వర న్యాయానికి కృషి చేస్తారని పెర్కొన్నారు. లైంగిక దాడులకు గురైనా బాధితులకు భరోసా కల్పించడంతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు అందించాలని అధికారులను,సిబ్బందిని ఆదేశించారు.భరోసా సెంటర్ సేవల గురించి జిల్లాలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించలని భరోసా సెంటర్ సిబ్బందికి సూచించారు. ఎస్పీ వెంట డిసిఆర్బి సి.ఐ నాగేశ్వరరావు, భరోసా కేంద్రం సిబ్బంది ఉన్నారు.

# ఇల్లంతకుంట ప్యాక్స్ చైర్మన్ గా గొడుగు తిరుపతి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



ఇల్లంతకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ (పర్సన్ ఇంచార్జ్) గా గొడుగు తిరుపతి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.మొన్నటి వరకు పని చేసిన చైర్మన్ రొండ్ల తిరుపతి రెడ్డి వ్యక్తి గత పనుల దృష్ట్యా అమెరికా వెళ్లినందున జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గొడుగు తిరుపతికి బాధ్యతలు అప్పగించినట్లు సి ఈ వో రవీందర్ పేర్కొన్నారు. దాదాపు నెల రోజుల పాటు బాధ్యతలు నిర్వహిస్తారని సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తిరుపతిని స్థానిక మాజీ ఎంపిటిసి ఒగ్గు నర్సయ్య యాదవ్ తో పాటు పలువురు నాయకులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ముగిసిన రెవెన్యూ సదస్సులు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలములోని అన్ని గ్రామా ల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులు విజయవంతంగా ముగిసినట్లు తహసీల్దార్ ఫారూక్ తెలిపారు.చివరి రోజు జరిగిన సదస్సులో వెల్జిపూర్ లో 49, దాచారంలో45 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. 14 రోజులలో 28 రెవెన్యూ సదస్సులు నిర్వహించగా మొత్తంగా 1064 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ,ఆర్ ఐ సంతోష్ కుమార్,శశి కుమార్,సీనియర్ అసిస్టెంట్ కృష్ణ వి ఆర్వో సింగారెడ్డి మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. ప్రమాదాల నివారణే లక్ష్యంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో శుక్రవారం సాయంత్రం నుండి విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి శుక్రవారం రోజున డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు,వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,తరచు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆయొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారస్సు చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు,ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అలాగే మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి తల్లదండ్రులకు బాధ్యత వహించాలనీ హెచ్చరించారు.వాహనదారులు,రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.తాగి వాహనాలు నడపవద్దని తద్వారా జరిగే ప్రమాదాలను కుటుంబ ఆర్థిక పరిస్థితులు చితికిపోయే అంశాలపై పోలీస్ శాఖ వారు కౌన్సిలింగ్ ద్వారా వివరించడం జరుగుతుందని పట్టుబడిన వారిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహిస్తూ కోర్టులో హాజరు పర్చడం జరుగుతుందని ఎస్పీ చెప్పారు. మద్యం సేవించి మొదటిసారి పట్టుబడిన రెండవసారి పట్టుబడిన వారు సేవించిన మద్యం మోతాదులను బట్టి తప్పనిసరిగా శిక్షలు విధించబడతాయని ట్రాఫిక్ నియంత్రణపైన,మద్యం తాగి వాహనాలు నడిపేవారిపైన కఠినంగా వ్యవహరించడమే కాకుండా వారికి నిరంతరం కౌన్సిలింగ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

వార్త:03 2025 సంవత్సరం చివరి నాటికి మన దేశం నుండి క్షయ వ్యాధిని నిర్మూలించడమే లక్ష్యం అని డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. ప్రధాన మంత్రి టీబీ ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గాలిపల్లె ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్,పల్లె దవాఖాన ఆధ్వర్యంలో ముస్కానిపేట, కేసనపల్లి, పత్తికుంటపల్లి గ్రామాలలో క్షయ వ్యాధి నిర్మూలన,సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు, బి పి, షుగర్, రక్త హీనత, సుఖవ్యాధులు, హెచ్ ఐ వి, పరీక్షలు నిర్వహించారు.ఇట్టి శిబిరంలో 85 మందికి పైగా టీబి స్క్రీనింగ్ చేశారు.10 మంది అనుమానితుల నుంచి శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపినట్లు డాక్టర్ పేర్కొన్నారు.డాక్టర్ మాట్లాడుతూ బీపీ, షుగర్,క్యాన్సర్ మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు అలాగే పొగ త్రాగే వారు ఎక్కువగా క్షయ వ్యాధికి గురయ్యే అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు,జ్వరం,ఆకలి లేకపోవడం,రాత్రి చెమటలు పట్టడం,బరువు తగ్గడం జరుగుతుందన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలల పాటు ఉచితంగా పరీక్షలు మరియు మందులు అందిస్తామని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ టీబీ ల్యాబ్ సూపర్వైజర్ నాగరాజు, హెచ్ ఈ వో వెంకట రమణ, సూపర్వైజర్ జవహర్, శోభా రాణి, ఏ ఎన్ ఎమ్ కవిత, ఐ సి టి సి ల్యాబ్ టెక్నీషియన్ ప్రకాష్, కౌన్సిలర్ సురేష్,ఆశాలు, ప్రజలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ యువ నాయకుని జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మానకొండూర్ నియోజక వర్గ మాజీ కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ జన్మదిన వేడుకలను శుక్రవారం నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్ స్టాండ్ ఆవరణలో ముందుగా అయనను పూల మాలలతో సత్కరించారు. అనంతరం కేకు కట్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూంపల్లి రాఘవ రెడ్డి,నియోజక వర్గ అధికార ప్రతినిధి పసుల వెంకన్న, బాలపోచయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, నాయకులు కర్ణాకర్ రెడ్డి, జమాల్, మల్లేశం, కాసుపాక రమేష్, మామిడి నరేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ రాజేశం, వీరేశం,రజనీకాంత్, బద్దం ఎల్లారెడ్డి,నేరెళ్ల విజయ్, బాబు,శ్రీకాంత్, ఉప్పుల అమరేందర్, నర్సయ్య, దత్తు,శివరాం,మధు,రేగుల కార్తిక్,హరికృష్ణ ,వంశీ , అచ్యుత్,రమేష్ రెడ్డి,సాగర్, చిక్కుడు సత్యం,రమేష్,బెజ్జంకి శ్రీను , సురేష్ ,ఆవుల శ్రీను,జనగాం రమేష్,నర్సయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మీరు మా ఎమ్మెల్యే సారు....ఇంకో సారు సిఎం రేవంత్ రెడ్డి

**విద్యార్థులతో మాటమంతి వారి మాటల కు మురిసిపోయిన ఎమ్మెల్యే**

**మానకొండూర్, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రంగపేట గ్రామ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని వారి చేతులమీదుగా పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు. నోట్‌బుక్స్ పై ఉన్నా ఫోటో ఎవరిది అని విద్యార్థులను ఎమ్మెల్యే అడుగగా ఆయన రేవంత్‌రెడ్డి సీఎంసారు అని, మరి నేను..ఎవరిని అడగగా మీరు మా ఎమ్మెల్యే సారు అని పాఠశాల లోని విద్యార్థులు సమాధానం చెప్పారు. దీంతో



పిల్లలు చెప్పిన సమాధానానికి ఎమ్మెల్యే మురిచి పోయాడు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థుల కోసం మంచి విద్యతోపాటు పుస్తకాలు, నోటు బుక్కులు, మధ్యాహ్నభోజనం, దుస్తులను ఉచితం గా అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకొని పిల్లలు ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. కార్పోరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలను కల్పిస్తుంద న్నారు. ముందుగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు పాఠశాలకు ఉపాధ్యాయురాలు ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వరలక్ష్మి, గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ సుస్మిత, డాక్టర్ అరవింద రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, మార్కెట్ చైర్మ న్ ఓదెలు, వైస్‌చైర్మన్ రామిడి తిరుమలరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు మారెళ్ళ నాగిరెడ్డి, బక్క రెడ్డి, గుడాల మహేందర్, మద్ది రాజిరెడ్డి, శ్రీనివా స్‌రెడ్డి, అశోక్, గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుప తి, పాఠశాల ఉపాధ్యాయురాలు, విద్యార్థులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# డాక్టర్ రవీందర్ రావు, భూంరెడ్డి కుటుంబాలను పరామర్శించిన కేంద్ర సహాయ మంత్రి

**ఆర్ఎస్ఎస్ దక్షిణామూర్తిని పరామర్శించిన బండి సంజయ్**

**-బీజేపీ కార్యకర్తలకు పరామర్శ**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శుక్రవారం బోయినపల్లి మండలం కొరెం గ్రామంలో పర్యటించారు. ప్రముఖ వైద్య నిపుణులు, ఎంతో మందికి వైద్య సేవలందించిన డాక్టర్ సీహెచ్. రవీందర్ రావు ఇటీవల మరణించిన నేపథ్యంలో కొరెం గ్రామంలోని రవీందర్ రావు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రవీందర్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు కరీంనగర్ లో



ఇటీవల అనారోగ్యంతో మరణించిన డాక్టర్ భూంరెడ్డి నివాసానికి వెళ్లారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భూంరెడ్డి కుమారుడితోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. డాక్టర్ భూంరెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఎంతో మంది పేదలకు వైద్య సాయం అందించిన డాక్టర్ భూంరెడ్డి, డాక్టర్ రవీందర్ రావుల మరణం బాధాకరమని ఈ సందర్భంగా బండి సంజయ్ పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రముఖుడు బూర్ల దక్షిణామూర్తి మాతృమూర్తి ఇటీవల మరణించిన నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా ఎలిగేడులోని వారి నివాసానికి వెళ్లారు. దక్షిణామూర్తిని పరామర్శించారు. అట్లాగే ఇటీవల మరణించిన కరీంనగర్ లోని గాయత్రినగర్ బీజేపీ బూత్ అధ్యక్షుడు వెంకటరమణ కుటుంబాన్ని, ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడ్డ చర్లబూత్కూర్ బీజేపీ కార్యకర్త జడ కుమార్ లను సైతం కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శించారు.

# భారత్‌ను అన్ని రంగాల్లో అగ్ర దేశాల సరసన నిలుపుతున్న ఘనత ప్రధాని మోడీదే

**బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి వికసిత్ భారత్ సంకల్ప సభ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

భారత్‌ను అన్ని రంగాల్లో అగ్ర దేశాల సరసన నిలుపుతున్న ఘనత ప్రధాని మోడీదేనని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. గోదావరిఖని శారదానగర్‌లోని శివ మందిర్‌లో వికసిత్ భారత్ సంకల్ప సభ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయత్న సబ్ కా విశ్వాస్ అనే మంత్రంతో దేశంలో ప్రతి పౌరుడిని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చి వికసిత్ భారత్ లక్ష్యంగా అడుగులు వేస్తుందని, నూతన, స్వయంపూర్ణ, సురక్షిత, సాధికారత, అభివృద్ధి చెందిన భారత్‌ని నిర్మించడంలో ప్రధాని మోడీతో పాటు మనందరి ఆశయంగా మారాలని అన్నారు. నరేంద్ర మోడీ తెచ్చిన అనేక సంస్కరణలు దేశాన్ని విశ్వగురువుగా నిలిపేందుకు దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ దేశ ఆర్థిక వృద్ధి రేటుని పెంచుతూ దేశ శాస్త్ర సాంకేతిక నైపుణ్యంతో మేకిన్ ఇండియా, దేశ అంతర్గత రహదారులు నిర్మించడం ద్వారా వ్యాపార విస్తరణ చేయడం, ఉచిత రేషన్ ద్వారా అట్టడుగు వర్గాలకు లబ్ది



చేకూర్చడం, ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్, చిరువ్యాపారులకు ముద్ర లోన్, చిన్నతరహా పరిశ్రమలకు ఊతం ఇవ్వడం, భేటీ బచావో భేటీ పడావోతో ఆడపిల్లలకు విద్య అందించడం, మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించడం, ఐఐటీలు, ఐఐఎంలు ఏర్పాటు, యువతీ యువకులకు స్కిల్ డెవలప్మెంట్, స్మార్ట్ సిటీల నిర్మాణం, మున్సిపల్ కార్పొరేషన్లకు అమృత్ పథకం ద్వారా అత్యధిక నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పాటు అందించడం, దేశ రక్షణ విషయంలో రాజీలేకుండా ఆపరేషన్ సిందూర్‌తో మన శక్తిని ప్రపంచానికి చాటిన గొప్ప నాయకుడు ప్రధాని మోడీ అని అన్నారు. అంతర్గత భద్రత విషయంలో రాజీ పడకుండా ఉగ్ర, తీవ్రవాద కార్యకలాపాలు పూర్తి నిర్మూలించే విధంగా చర్యలు తీసుకోవడం, గత ప్రభుత్వాలు ఎవరు చేయని విధంగా ఈ 11సంవత్సరాల మోడీ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని ప్రతి కార్యకర్త వికసిత్ భారత్ పేరుతో ఇంటింటికి తిరిగి ఈ కార్యక్రమాలను వివరించాలని అన్నారు. బిజెపి వికసిత్ భారత్ సంకల్ప జిల్లా కో కన్వీనర్ కోమల మహేష్ ఈ సభకు అధ్యక్షత వహించగా వివిధ మండలాల అధ్యక్షులు గుండబోయిన భూమ య్య, ఐత పవన్ కుమార్, ఆకుల శశి కుమార్, అపర్ణ, సుభాష్, మేరుగు నరేష్‌తోపాటుగా సీని యర్ కార్యకర్తలు ముకిరి రాజు, ముస్కుల భాస్కర్‌రెడ్డి, తోట కుమారస్వామి, మచ్చ విశ్వాస్, పిడుగు కృష్ణ, సిలివేరి అంజి, ఐరుగురాల శివ, కుర్ర రాజేందర్, శ్యామ్ పటేల్, సాయి పవన్, జక్కన్న బాలు, సిలారపు కళ్యాణ్, ఈదునూరి చిరంజీవి, యేసులత, నరేష్, ఆడెపు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# దర్శక నిర్మాత సంపత్ నంది జన్మదిన వేడుకలు.

**ఓదెల ప్రభాత వార్త:**

ఓదెల మండల కేంద్రంలో ప్రముఖ దర్శకనిర్మాత సంపత్ నంది జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా సంపత్ నంది ఫ్యాన్స్ అధ్యక్షులు గడిగొప్పుల సంతోష్ ఆధ్వర్యంలో సంపత్ నంది జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్ర పరిశ్రమ రంగంలో అభివృద్ధి చెందాలని ఆయురారోగ్యాలతో ఉండి ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి అండదండలు ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంకం రమేష్, డాక్టర్



కే సతీష్, పొత్కపల్లి సింగిల్ విండో డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి నిర్ల శ్రీనివాస్, సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు మెరుగు భీష్మాచారి, డాక్టర్ ఇప్పనపల్లి వెంకన్న నరేష్ హమాలి సంఘం నాయకులు సదానందం, రాజయ్య, వెంకటేష్, రవి తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా ముగిసిన భూభారతి రెవెన్యూ సదస్సులు

**మండల వ్యాప్తంగా 2589 దరఖాస్తుల స్వీకరణ**

**చిగురుమామిడి, ప్రభాతవార్త:**

చిగురుమామిడి మండలంలో ఈ నెల 3వ తేదీ నుండి మొదలైన ప్రభుత్వ రెవెన్యూ భూభారతి సదస్సులు 20వ తేదీతో ప్రశాంతంగా, విజయ వంతంగా 18రోజుల పాటు సాగి ముగియగా వివిధ రకాల భూ సమస్యలపై 2589 దరఖాస్తులు వచ్చినట్లు తహసీ



ల్దార్ ముద్దసాని రమేష్ శుక్రవారం రోజున విలేకరుల తో తెలిపారు. వీరు మాట్లాడుతూ సదస్సులో భాగంగా చివరి రోజు ఉల్లంపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వివిధ భూసమస్యలకు సంబంధించి 106 దరఖాస్తు లు వచ్చినట్లు వారు తెలిపారు. ఇప్పటి వరకు సదస్సులో తీసుకున్న దరఖాస్తులను ఆన్లైన్ నమోదు చేసే ప్రక్రియ కూడా మొదలైందని ప్రస్తుతం 70శాతం వరకు పూర్తి అయిందని అన్నారు. ఆన్లైన్ నమోదు పూర్తి కాగానే రెవెన్యూ టీమ్ లుగా ఏర్పడి దరఖాస్తుల విచారణ ప్రక్రియ 11 రెవెన్యూ గ్రామాలలో పూర్తి చేసి ఆగస్టు 14వ తేదీ లోపు నివేదిక పూర్తి చేసి ప్రభుత్వానికి పంపనున్నట్లు తహసీల్దార్ తెలుపుతున్నారు. రెవెన్యూ భూభారతి విజయవంతం కావడంలో సహకరించిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి, రైతులకు, ప్రజలకు, అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఇటుక బట్టీ యాజమానిపై చర్యలు తీసుకోవాలి

**జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యునికి వినతి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



చిన్న పిల్లలతో వెట్టి చాకిరి చేయిస్తున్న పెద్దపల్లి మండలం రాంపల్లిలోని పివిసి ఇటుక బట్టి యజమాని వెంకన్నపై చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్‌కు దళిత బహుజన లేబర్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి కైలాసం శుక్రవారం ఫిర్యాదు చేశారు. బట్టీలో బాలలతో ఎందుకు పని చేయిస్తున్నారని ప్రశ్నించినందుకు తనను కులంపేరుతో దూషించడమే కాకుండా బెదిరింపులకు పాల్పడ్డాడని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే విచారణ జరిపించి యజమాని లైసెన్స్ రద్దు చేసి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాల కార్మికులతో వెట్టి చాకిరి నుండి విముక్తి కల్పించాలని కోరారు. కమిషన్ సభ్యులు సానుకూలంగా స్పందించడం జరిగిందని కైలాసం తెలిపారు. ఆయన వెంట కండె కరుణాకర్ తదితరులు ఉన్నారు.

# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావును పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నియమితులైన సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ఉన్నారు .

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కవ్వంపల్లి

### వెల్ది పీహెచ్ సి నూతన భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి
### రంగపేట, ఊటూర్ గ్రామాలలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం



**మానకొండూర్, ప్రభాతవార్త:**
ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రంగపేట, ఊటూర్, లక్ష్మీపూర్ (వెల్ది) గ్రామాలలో పలుఅభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో వివిధ శాఖల ద్వారా నిధులు మంజూరు చేయిస్తున్నట్టు చెప్పారు. చేపట్టిన పనుల్లో జాప్యం జరగకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయించేందుకు చర్యలు తీసు కుంటున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరమైన ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేస్తున్నామని తెలిపారు. త్వరలో రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతీ యువకులకు రుణాలు ఇప్పించే కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. కొత్తరేషన్ కార్డులు, కొత్త పెన్షన్ల మంజూరు ప్రక్రియను ప్రభుత్వం చేపట్టనున్నదని తెలిపారు. ఊటూరు గ్రామంలో జడ్పీ నిధులు రూ.25 లక్షలతో నిర్మించిన సైడ్ డ్రైన్ ను, ఎన్ఆర్ఈజీఏ నిధులు రూ.75 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, ఎస్సీ కాలనీలో ఎస్డీఎఫ్ నిధులు రూ.8 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే రంగపేట గ్రామంలో ఎన్ఆర్ఈజీఏ కింద రు.25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, ప్రభుత్వ పాఠశాలలో ప్రహరీగోడ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. వెల్ది ప్రాథమికఆరోగ్య కేంద్రం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో రూ. ఒక కోటి 50 లక్షల రూపాయలతో నూతన భవనాన్ని నిర్మించి నేడు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని లక్ష్యంతో గ్రామ గ్రామాన ఆరోగ్య ఉప కేంద్రాలను నిర్మించుకొని మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందుగా గ్రామాల్లోకి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి ఆయా గ్రామాల కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లాఅదనపు వైద్యాధికారి సావిద, డిపిటిసి ఓ డాక్టర్ రవీందర్‌రెడ్డి, డిఈ వరప్రసాద్, ప్రత్యేక అధికారి డాక్టర్ సుస్మితరెడ్డి, డాక్టర్ అరవిందరెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, ఏఎంసీ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి సంపత్ గౌడ్, జిల్లాఅధికార ప్రతినిధి రామిడి తిరుపతి, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు ఎడ్ల శ్రీధర్, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, గోపు శ్రీనివాస్‌రెడ్డి, కొండ్ర సురేష్, బుర్ర శ్రీకాంత్‌గౌడ్, ద్యావ శ్రీనివాస్‌రెడ్డి, బుర్ర శ్రీధర్‌గౌడ్, గుడాలమహేందర్, గోపు శ్రీనివాస్ రెడ్డి, కనకం అశోక్, బి.సునీల్, ఎడ్ల సతీష్, ఎడ్ల భద్రయ్య, ఎడ్ల సత్యనారాయణ, రాపాక రాజేశ్వర్, కనకంకుమార్, మారెళ్ళ నాగిరెడ్డి, గోపు శ్రీనివాస్ రెడ్డి, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, రుద్రవరం మదనయ్య, నాగుల కొమురయ్య, బాబు రావు, ఎండి సత్తార్, బక్కారెడ్డి, మర్రి రాజిరెడ్డి, దొండపాటి కిట్టు, అటుకుల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో వరలక్ష్మి, ఏఈ వెంకన్న, పీహెచ్సీ వైద్యులు బియ్యబాని, వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి చావన్ లాల్, వైద్య సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్ విజయవంతం చేయాలి : అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**
జిల్లాలో ఈనెల 26 వరకు నిర్వహించనున్న నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. ఈనెల 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో వారం రోజులపాటు వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన సమన్వయ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పని చేస్తూ కరీంనగర్



జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. కళాశాలలు, వివిధ వసతి గృహాల్లో, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు. యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలని అన్నారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో మాదక ద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలల వద్ద స్థానికంగా ఉండే దుకాణాలపై నిఘాఉంచాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్లకలిగే అనర్థాలను తెలిపే సందేశాత్మక వీడియోను అన్ని పాఠశాలల్లో ప్రదర్శించాలని, వివిధ టోల్ ఫ్రీ నెంబర్ లపై ప్రచారం చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకుఈనెల 26 వరకు జిల్లాలో నిర్వహించనున్నర్యాలీలు, అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాసంక్షేమ అధికారి సరస్వతి రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి, సీఐ పుల్లయ్య, ఎక్సైజ్‌సూపరింటెండెంట్‌శ్రీనివాసరావు, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, సిడిపిఓ శ్రీమతి, క్వాలిటీ కోఆర్డినేటర్‌అశోక్‌రెడ్డి డిసిపిఓ పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్, అధికారులపై ఎమ్మెల్యే సీరియస్

### భవనం ప్రారంభం నాటికే గోడలు పగుళ్లు


**మానకొండూర్, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వెల్ది (లక్ష్మీపూర్) గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం 15 వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా రూ. ఒక కోటి 50 లక్షల రూపాయలతో నూతన భవనాన్ని ఏడాది క్రితం నిర్మించారు. వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించి, నూతన భవనాన్ని సందర్శించారు. భవనంలోని ప్రతి గదులలో గోడలు పగులు, స్విచ్ బోర్డులు ట్యూబ్ లైట్లు పగిలినట్లు కనిపించాయి. నూతన భవనం ప్రారంభం నాటికే గోడలు పగుల్తే ఎలా అని సంబంధిత కాంట్రాక్టర్ హరిచరణ్‌రెడ్డి, సంబంధిత పంచాయతీ శాఖ అధికారులు మీరు ఏం చేస్తున్నారని పంచాయతీరాజ్ శాఖ డి ఈ వరప్రసాద్, ఏఈ వెంకన్న పై ఎమ్మెల్యే సీరియస్ అయ్యారు. సంబంధిత కాంట్రాక్టర్ పై విజిలెన్స్ అధికారులకు తెలియజేసి మంజూరైన నిధులను నిలిపివేయాలని సూచించారు. ఎమ్మెల్యే వెంటా మండల కాంగ్రెస్ నేతలు, పంచాయతీరాజ్ శాఖ డీజీ వరప్రసాద్, ఏఈ వెంకన్న, సంబంధిత అధికారులు ఉన్నారు.

## ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన రాపాక ప్రవీణ్

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో గ్రంథాలయం, ఓపెన్ జిమ్ సెంటర్ ను మంజూరు చేయాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు బిజెపి మాజీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ వినతిపత్రం శుక్రవారం అందజేశారు. వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లికి రాపాక ప్రవీణ్, బిజెపి నేతలు బండారి హరీష్, ఉప్పు రవీందర్, బండారి ఐలయ్య వినతి పత్రం అందజేసి మంజూరుకు కృషి చేయాలని కోరారు. గ్రామంలో యువతకు ఓపెన్ జిమ్, గ్రంథాలయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. దీంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు బిజెపి నేతలు తెలిపారు.

# కరీంనగర్ వార్త

## జిల్లా ఇన్చార్జిమంత్రి తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియామకమైన రాష్ట్ర వ్యవసాయశాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావును శుక్రవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తో సచివాలయంలో మంత్రి తుమ్మలను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా అభివృద్ధి, రాజకీయ పరిస్థితుల గురించి వారితో చర్చించారు.

## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న బండి సంజయ్ దంపతులు

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**



కరీంనగర్ జ్యోతినగర్ లోని మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న స్వామివారి పంచమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గురువారం వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. సతీసమేతంగా స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పూజారులు బండి సంజయ్ దంపతులకు ఆశీర్వచనం అందించారు. కార్పొరేటర్ బండి రమణారెడ్డితోపాటు పలువురు బీజేపీ నాయకులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు.

## గ్రామాలలో ఇంటింటి సర్వే

**మానకొండూర్, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని వెల్ది, రంగపేట, లక్ష్మీపూర్ గ్రామాలలో శుక్రవారం ప్రజల శ్రామిక, శక్తి ఉద్యోగ, ఉపాధి స్థితిగతులపై కేంద్ర ప్రభుత్వం నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ప్రజల ఉపాధి అక్షరాస్యతతో పాటు పలు అంశాలపై సర్వే డేటాను ట్యాబ్ లో నమోదు చేశారు ప్రతి ఏటా గ్రామీణ పట్టణ ప్రాంతాలలో సాధారణ స్థితి మరియు సి డబ్ల్యూ ఎస్ రెండింటిలోనూ ఉపాధి నిరుద్యోగ సూచికలను అంచనా వేయడానికి వివరాలు సేకరించినట్లు సర్వే అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో వరలక్ష్మి, ఎన్ఎస్ఎస్ఓ బాధ్యులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శులు గడ్డం వెంకటరమణ, తిరుపతి, చావన్ లాల్, అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘ అధ్యక్షులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



నిత్య యోగా సాధన సెంటర్ జమ్మికుంట వారి ఆధ్వర్యంలో 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని యోగా గురూజీ ఎం నరహరి కోరారు. జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంత ప్రజలందరికి, యోగా అభిమానులందరికి జూన్ 21న శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిత్య యోగా సాధన సెంటర్ జమ్మికుంట వారి ఆధ్వర్యంలో స్థానిక గీతా మందిర్ ఫంక్షన్ హాల్ లో ఉదయం ఆరు గంటల నుండి ఏడు గంటల 30 నిమిషాలకు ప్రత్యేక యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంత యోగ అభిమానులు అందరూ, ప్రజలందరూ పాల్గొని ఈ 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని నిత్య యోగా సాధన సెంటర్ జమ్మికుంట వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం జమ్మికుంట పట్టణంలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.

# కబ్జాదారుల నుండి స్మశాన వాటిక భూమిని కాపాడాలని సిసిఎల్ఏ కమిషనర్, కలెక్టర్ కు ఫిర్యాదు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 431లో ఎకరాలు 630 గుంటల భూమి ఉండగా ఇందులో నుండి రెండు ఎకరాల భూమిని కొత్తపల్లి గ్రామానికి స్మశానవాటిక కొరకు కేటాయించారని, కొందరు రాజకీయ ముసుగులో అక్రమ సంపాదననే వృత్తిగా పెట్టుకుని ఎంతో పవిత్రమైన వైకుంఠ దామం స్థలం భూమిని వదలకుండా కబ్జా చేశారని, కబ్జాదారుల నుండి స్మశాన వాటిక భూమిని కాపాడాలని హైదరాబాద్ సిసిఎల్ఏ కమిషనర్, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కసుభోజుల వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తపల్లి గ్రామానికి స్మశాన వాటిక కొరకు కేటాయించిన భూమి ప్రక్కన ఉన్న పట్టా భూమిని కొనుగోలు చేసి స్మశానవాటిక భూమిని కబ్జా చేసి అక్రమ లేఅవుట్, ప్లాట్స్ చేసి విక్రయాలు చేస్తున్నారని తెలిపారు. కొత్తపెల్లి గ్రామానికి చెందిన స్మశానవాటిక భూమిని భూకబ్జా దారులు కబ్జా చేసి అక్రమ లేఅవుట్ లు చేయడం కొత్తపల్లి గ్రామ ప్రజల మనోభావాలను దెబ్బ తీయడమే కాకుండా భవిష్యత్తులో స్థలం కొరత ఏర్పడుతుందని అన్నారు. ఇదంత కొత్తపెల్లి గ్రామ ప్రజలు అంత గమనిస్తున్నారని, ఇలాంటి వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపించి సర్వేయర్ ద్వారా సర్వే చేయించి హద్దులు నిర్ణయించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి కొత్తపల్లి గ్రామానికి స్మశానవాటిక కొరకు కేటాయించిన రెండు ఎకరాల భూమిని భూకబ్జా దారుల నుండి కాపాడాలని కోరారు. దీనిపై హైదరాబాద్ సిసిఎల్ఏ కమిషనర్ కి, జిల్లా కలెక్టర్ కరీంనగర్ తో పాటు స్థానిక జమ్మికుంట తహశీల్దార్ కి, జమ్మికుంట మున్సిపాలిటి కమీషనర్ కి, హుజురాబాద్ సబ్ రిజిస్ట్రార్ కి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

# ఎస్ఐని సన్మానించిన మాజీ ఎంపిటిసి

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతిని శుక్రవారం వీణవంక మండలం ఘన్ముకుల గ్రామ మాజీ ఎంపిటిసి నాగిడి సంజీవ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.



# చేనేత కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణి

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలోని చేనేత పారిశ్రామిక సహకార సంఘంలో నిరుపేద చేనేత కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందించడం జరిగింది. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు తమ కళ్లలో ఆనందంతో కాంగ్రెస్ పార్టీకి, ప్రణవ్ బాబుకు రుణపడి ఉంటామని తెలిపారు. వారి ఇళ్లకు ముగ్గులు పోసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పుల్లూరి శ్రీనివాసరావు, విష్ణుదాసు వంశీధర్ రావు, కంభంపాటి ప్రసాద్, ఆన్‌కార్



అశోక్, మార్కెట్ డైరెక్టర్ కిన్నెర కృష్ణమూర్తి, మాసన చంద్రశేఖర్, వైనాల సాంబయ్య, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# రైతు సేవలో యువ నాయకుడు....

-- స్వంత ఖర్చులతో మొరం రహదారి ఏర్పాటుకు కృషి

వీణవంక, ప్రభాత వార్త:



ఆరుగాలం కష్టపడి శ్రమించే రైతన్నలు పంటపొలాలకు వెళ్లేందుకు బురదమయమైన మార్గం గుండా వెళ్తుండడముతో వారికి సహాయం చేయాలనే ఉద్దేశ్యం తో శుక్రవారం ఓ యువ నాయకుడు ముందడుగు వేశాడు. వివరాల్లోకి వెళితే..... వీణవంక మండలంలోని లస్మక్కపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ అదే గ్రామం నుండి మామిడి తోటకు వెళ్ళే రహదారితో పాటు ఆ మార్గంలో ఉన్న పొలాలకు ప్రతినిత్యం రైతులు వెళ్తుంటారు. ప్రతి వర్ష కాలములో ఆ రహదారి బురదమయంగామారి ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతాయని భావించిన ప్రశాంత్ తన స్వంత ఖర్చులతో దాదాపు 150 ట్రిప్పుల మొరం పోయించి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నాడు. కాగా ప్రశాంత్ సేవా దృక్పథాన్ని గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతులు దాసారపు లక్ష్మణ్, వెంకట్ రెడ్డి, సమ్మిరెడ్డి, కోమల్ రెడ్డి, సంపత్, రాజిరెడ్డి, కుమార్, కొండల్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో చేర్పించండి

-- ఇంటింటికి వెళ్లిన అధ్యాపకులు...

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రంలో పదవ తరగతి పాసైన విద్యార్థుల ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులతో ప్రభుత్వం అందిస్తున్న ఉచితాలను సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి తో పాటు అధ్యాపకులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించండని కోరారు. ప్రస్తుత సంవత్సరం ఎంపిసి, బైపిసి, సిఈసి గ్రూప్ లలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులకు ఉచిత విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత ప్రవేశాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు ఇంటర్ ఎంపిసి లో పాస్ అయిన ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో ఉచితంగా పొందడం లభిస్తుందని వివరించారు. శుక్రవారం ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరిన వారికి పాఠ్య పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు వి. రామ్ మోహన్, అధ్యాపకులు భాస్కర్, రవీందర్, కత్తెరశాల, కల్పన, శైలజ, శోభన్ బాబు, జైపాల్ రెడ్డి, సుమలత, కరుణ, స్వప్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

# ఆలయానికి విరాళం అందించిన యుప్ టివి అధినేత

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం గంగారం గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం కోసం అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు కోమల్ రెడ్డి, కుమార స్వామి తో పాటు గ్రామ ప్రజలు నిర్మాణానికి విరాళం కావాలని ఇటీవల యుప్ టివి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డిని కోరగా మానవతా దృక్పథంతో స్పందించిన ఆయన తన ప్రతినిధుల బృందంతో రూ. 50,116 లను పంపించగా, ఆ బృందం శుక్రవారం దేవాలయం వద్ద గ్రామస్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్, వైస్ చైర్మన్ కాసం సంపత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పుల్లూరి కుమార్, సాయి రెడ్డి, వెన్నంపల్లి నారాయణ, అమృత ప్రభాకర్, మంతెన శ్రీధర్, గంగారం గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెద్ద పాపయ్యపల్లిలో కప్పతల్లి ఆటలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ మండలంలోని పెద్ద పాపయ్యపల్లి గ్రామంలో గ్రామస్తులు వర్షాలు కురవాలని కప్పతల్లికి పూజలు చేశారు. జూన్ రెండో వారం పూర్తయిన వర్షాలు పడకపోవడంతో వర్షాలు పడాలని కోరుతూ సంప్రదాయ పద్ధతుల్లో కప్పతల్లి పూజ, కప్పతల్లి ఆటలు నిర్వహించారు. పాటలు పాడుతూ, భక్తిశ్రద్ధలతో కప్పతల్లి పూజలు నిర్వహించారు. వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, అన్నదాతలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఈ పూజలు పాతకాలం నుంచి సంప్రదాయంగా నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. వర్షాలు కురిసే వరకు పూజలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరెడ్ల భూపాల్ రెడ్డి, గుడి భరత్ రెడ్డి, తోకల రాజయ్య, తోకల మల్లేశం, రావుల వేణుగోపాల్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రావుల శ్రీనివాస్ రెడ్డి (జాకీ), వైద్యుల మహేందర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లడం ఖాయం

## -నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నల్లబెల్లి, జూన్ 20, ప్రభాతవార్త




రోజు రోజుకు గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీకి తీవ్ర వ్యతిరేకత వెల్లువెత్తుతుందని రాభోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లడం ఖాయమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం టీఆర్ఎస్ పార్టీ నల్లబెల్లి మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్ది మాట్లాడుతూ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ, రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, గ్రామాలలో పరిపాలనను గాలికి వదిలేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల ఎన్నికలు నిర్వహించే సత్తాలేదన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి బయపడుతుందన్నారు. నేను తెచ్చిన నిధులతోనే కాంట్రాక్టు పనులు చేస్తున్న గెలిచిన ఎమ్మెల్యే, గెలిచిన ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కోసం రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రత్యేకంగా రెండు కోట్ల నిధులు కూడా తీసుకురాలేన్నారు. సొంత ఏజెన్సీ కాంట్రాక్టు పనుల కోసం అభివృద్ధి పనులను నిలిపి వేస్తున్నాడన్నారు. రామప్ప, రంగాయచెరువు ప్రాజెక్టుతో మండలాన్ని సస్యశ్యామలం చేశామని, కన్నారావుపేట గ్రామంలో రాష్ట్ర స్థాయి సంస్థ అగ్రికల్చర్ రిసెర్చ్ సెంటర్ తీసుకువస్తే ఇప్పటి వరకు ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. ముఖ్యమంత్రితో సఖ్యత లేదు, మంత్రులతో సమన్వయం లేదని, నియోజకవర్గ అభివృద్ధిపైన సోయి అసలే లేదన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల ఓట్ల కోసమే రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసాను ఎన్నికల భరోసాగా మార్చారు. రుణమాపి పూర్తి స్థాయిలో జరగలేదన్నారు. ప్రతి మహిళకు, వృద్ధులకు, రైతులకు బాకీ పడ్డ డబ్బులు చెల్లించిన తరువాతే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటు అడుగానారు. కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో, అభివృద్ధిలో నల్లబెల్లి మండలం ముందు వరుసలో నిలిచిందన్నారు. గెలిచిన ఎమ్మెల్యేకు నల్లబెల్లి మండలం, గ్రామాల తండాల అభివృద్ధిపైన విజన్ లేదన్నారు. నియోజకవర్గంలో తండలకు మంజూరైన బీటీ రోడ్లను సీసీ రోడ్లను మహిళా సంఘాల భవనాలను, కమ్యూనిటీ హాల్స్‌ను సెంటర్ లైటింగ్ పనులను రద్దు చేశారు. నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించామన్నారు. అయినా కాని హామిలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. రేవంత్ సర్కార్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిఫ్లోర్‌లీడర్, మండల పార్టీ అధ్యక్షుడు, పిఎసిఎస్ చైర్మన్, మాజీ ఎంపిపి, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్, క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు, మాజీ ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటి డైరెక్టర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా యూత్ కమిటీ బాధ్యులు, సోషల్ మీడియా ఇంచార్జిలు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

నర్సంపేట, జూన్ 20, ప్రభాతవార్త



నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ జిల్లా యువజన, క్రీడల కార్యాలయం వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా.పుల్లరి శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జూన్ 21వ తేదిన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మిని స్టేడియం నర్సంపేటలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాతో ప్రశాంతత విశ్రాంతి లభించడమే గాక మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని స్థిరమైన యోగాసనాల వల్ల వల్ల శరీర అవయవాలకు మనసుకు మధ్య సమన్వయం మెరుగై ఏకాగ్రత పెరుగుతుందని రక్తప్రసరణ మెరుగవుతుందని, గత కొన్ని సంవత్సరాలుగా నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ముందు, ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి సమాజ సేవకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. హార్ట్ ఫుల్ నెస్ సొసైటి మాధవి, నీరజ్, సరోజన, యోగ, గురువులు, సదానందం, బాపూజీ, వంశీకృష్ణ, బాపూజీ, నరేంద్రచారి, బాబూజీ, డా.భారతి, సింగిరికొండ రజిని, దీప్తి, వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆడెపు సదానందం, స్టేడియం కబడ్డీ ఇంచార్జి యాట రవికుమార్ ముదిరాజ్, స్టేడియం రెజ్లింగ్ ఇంచార్జి కోచ్ సిరిపురపు వమేష్, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు జగన్, రవి, చంద్రమౌళి, అశోక్, రవిగౌడ్, శ్రీనివాస్, రమేష్, రాజు, శ్రావణ్, రాము, అశోక్, క్రాంతి, మనోహర్, శ్యాంప్రసాద్, సయ్యద్, ఈక సారమ్మ, గీతాంజలి, డీజీ స్కూల్ విద్యార్థులు స్టేడియం కబడ్డీ, రెజ్లింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన లక్ష్మణ్‌కు సన్మానం

నర్సంపేట, జూన్ 20, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపోలో సెక్యూరిటీ హెడ్ గార్డ్‌గా పదోన్నతి పొంది బదిలీపై కరీంనగర్ వర్క్ షాప్ వెళుచున్న భోజనపు లక్ష్మణ్‌ను శాలువ, పుష్పగుచ్ఛంతో డిపో సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, సెక్యూరిటీ టీం గోవర్ధన్, దేవేందర్‌లు సన్మానం చేశారు. అనంతరం డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి పదోన్నతి పొందిన లక్ష్మణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, గ్యారేజ్ సిబ్బంది, డిపో ఉద్యోగులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలస్తీనా ఇరాన్లపై యుద్ధ దాడులు అమెరికా సామ్రాజ్యవాద కుట్రలో భాగమే

నర్సంపేట, జూన్ 20, ప్రభాతవార్త




యుద్దోన్మాదంతో సామాన్య ప్రజలను బలికొంటూ ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేస్తూ ప్రపంచ దేశాలపై పెత్తనం చెలాయించాలని చూస్తున్న అమెరికా తగిన మూల్యం చెల్లించక తప్పదని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. అమెరికా ట్రంప్ విధానాలకు వత్తాసు పలికే బిజెపి మోదీ పద్దతులను మార్చుకోవాలని లేకపోతే ప్రజా వ్యతిరేకతను చవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. నేడు ప్రపంచ వ్యవస్థాగా సామ్రాజ్య వాదం- పెట్టుబడి దారీ విధానం సంక్షోభంలో చిక్కుకొని ఆ విధానం అనుసరిస్తున్న అమెరికా అనేక ఆర్థిక సమస్యలతో అంతరంగిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న కారణంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనేక దేశాలపై ఆర్థిక సుంకాలు, ట్రాక్సీలు విధిస్తూ అభివృద్ధి చెందుతున్న దేశాలలో అంతరంగిక సమస్యలను సమస్యలను ఎగదోసి, సరిహద్దు దేశాలతో సమస్యలను ఎగదోసి సామ్రాజ్యవాద, పెట్టుబడిదారి దేశాలు యుద్ధ వాతావరణం కల్పించి అభివృద్ధికి ఆటంకంగా నిలుస్తుందన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా ఈ దోపిడి పెట్టుబడిదారి వ్యవస్థను కూల్చాలలని పిలుపునిచ్చారు. జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న, వంగాల రాగసుధ, కనకం సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది

నెక్కొండ, జూన్ 20, ప్రభాతవార్త



మండలంలోని గొల్లపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ధోంకి రవి అమ్మమ్మ బట్టు ఐలమ్మ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య, మాజీ ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, మాజీ జడ్పిటిసి సరోజహరికిషన్, మండల నాయకులు, బక్కి కుమారస్వామి, మాజీ సర్పంచ్ లింగాల వెంకన్న, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సఖి సెంటర్ సేవలపై అవగాహన

నర్సంపేట, జూన్ 20, ప్రభాతవార్త




సఖి సెంటర్ సేవలు, మహిళా హక్కులు, చట్టాలపై సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శోభారాణి అవగాహన పరిచారు. మండలంలోని లక్నెపల్లి గ్రామంలో వీవో సమావేశంలో మహిళా సంఘాల సభ్యులకు సఖి సెంటర్, అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సఖి సెంటర్ మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో సఖి సెంటర్ పనిచేస్తాయని, మహిళలకు, పిల్లలకు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయన్నారు. ఈ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని మహిళలకు ఏదైనా సమస్యలు ఉంటే 181కు, 14567, పిల్లలకు 1098కి ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ వణమ్మ, వీవోఏ రవీందర్, ఎస్‌హెచ్‌జీ మెంబర్స్ పాల్గొన్నారు.

## నల్లబెల్లిలో వికసిత్ భారత్ మండల సంకల్ప సభ

నల్లబెల్లి, జూన్ 20, ప్రభాతవార్త



11 సంవత్సరాల నరేంద్రమోడి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమాలపై అమృతకాల వికసిత్ భారత్ సంకల్ప సభను నల్లబెల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి విచేసి మాట్లాడుతూ 11 సంవత్సరాల నరేంద్రమోడి ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులను అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రతి కార్యకర్త గ్రామ గ్రామాన తెలియజేయాలని ఎన్నో సంవత్సరాలుగా దేశంలో అభివృద్ధికి నోచుకొని గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు సాగేలా విప్లవాత్మక నిర్ణయాలను నరేంద్రమోడి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. 11 సంవత్సరాల కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థను నాలుగో స్థానంలో తీసుకొచ్చిన ఘనత నరేంద్రమోడి ప్రభుత్వం చేసిందన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీను, జిల్లా కార్యదర్శి తడుక అశోక్‌గౌడ్, మహబూబాబాద్ పార్లమెంట్ కోకన్వీనర్ కట్ల రామచందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌కు ముస్లింల సన్మానం

చెన్నారావుపేట, జూన్ 20, ప్రభాతవార్త

చెన్నారావుపేట తహసీల్దార్ అబీద్‌అలిని ముస్లిం మైనార్టీ సోదరులు శుక్రవారం సన్మానించారు. ఇటీవలే నూతన తహసీల్దార్‌గా అబీద్ అలి నియమితులై విధుల్లో చేరారు. ఈ మేరకు ముస్లిం మైనార్టీ మండల కమిటి అధ్యక్షులు ఎండి.అయ్యూం ఆధ్వర్యంలో కార్యాలయానికి చేరుకొని తహసీల్దార్‌కు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ముస్లిం మైనార్టీలకు సంబంధించిన పలు అంశాలను వారు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మైనార్టీలు ఎస్‌కె ఖయాజ్, ఎం.ఎ. వహీద్, యాకుబ్, పాషా, బషీర్, జావిద్, రహీమ్, అంకూస్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి

*చిట్యాల, జూన్ 20 ప్రభాతవార్త:*



భూమికి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారత్ చట్టం 2025 తీసుకువచ్చిందని భూపాలపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్ రవి అన్నారు. భూభారతి రెవిన్యూ సదస్సులో భాగంగా మండలంలోని వోడితల గ్రామంలో తహసిల్దార్ ఇమామ్ బాబా అధ్యక్షతన రెవెన్యూ సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా డివిజనల్ అధికారి ఎన్ రవి హాజరై మాట్లాడారు. భూములకు సంబంధించిన సమస్యలను వినతుల ద్వారా సేకరించి , వాటి సమస్యలను పరిష్కరించడం జరిగిందని పేర్కొ న్నారు, రెవెన్యూ సదస్సులను ఏ లాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసినట్లు తాసిల్దార్ ఇమామ్ బాబా తెలిపారు. ఇందుకు సహకరించిన రెవెన్యూ సిబ్బందికి, రైతులకు, గ్రామా ప్రజలకు కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో సీనియర్ సహాయకుడు మూబి నుద్దీన్,, ప్రేమ్ కుమార్, దేవేందర్, లక్షీ   ్మకాంత్, శ్రీనివాస్, సతీష్, సమ్మయ్య, రాజేందర్, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి కోటి రూపాయల క్లెయిమ్

**- అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**- టాటా ఏఐఏ టర్మ్ ఇన్సూరెన్స్ ద్వారా జీవిత భద్రత: సతీష్ జక్కుల**

*కొత్తగూడెం క్రైం, జూన్ 20 - ప్రభాతవార్త:*

పోలీస్ కానిస్టేబుల్ తన్నీరు అనిల్ కుమార్ రోడ్డు ప్రమాదంలో ఆకస్మిక మృతితో వారి కుటుంబం తీవ్ర విషాదంలో పడింది. పోలీస్ కానిస్టేబుల్ అనిల్ పాల్వంచ డిఎస్పి ఆఫీస్ నందు కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహించేవారు. అయితే ముందుగా తీసుకున్న టాటా ఏఐఏ టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా కుటుంబానికి ఆర్థికంగా భారీ భద్రత లభించింది. పోలీస్ కానిస్టేబుల్ అనిల్ కుమార్ సెప్టెంబర్ 2022న టాటా ఏ ఐ ఏ ద్వారా వార్షిక ప్రీమియంగా రూ.28,761 చెల్లించి టర్మ్ పాలసీ తీసుకున్నారు. 13 డిసెంబర్ 2024న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం తోగ్గుడెం గ్రామం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఆయన నామినీగా ఉన్న తన్నీరు నాగలక్ష్మీ జనవరి 8న క్లెయిమ్ ప్రక్రియ కొత్తగూడెం బ్రాంచ్ నందు ప్రారంభించారు. అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించిన అనంతరం మార్చి 28, 2025న క్లెయిమ్ మొత్తం రూ.1,00,00,000/ (ఒక కోటి)వారి ఖాతాలోకి జమ చేయబడింది. పాలసీ తీసుకున్న మూడు సంవత్సరాలలోనే అనుకోని రోడ్డు ప్రమాదంలో మరణించినప్పటికీ కోటి రూపాయల ఇన్సూరెన్స్ డబ్బులను నామిని అయినటువంటి తన్నీరు నాగలక్ష్మీ బ్యాంకు అకౌంట్లో జమ చేయడం జరిగింది.

**- టర్మ్ ఇన్సూరెన్స్ ప్రాముఖ్యత...**

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ సతీష్ జక్కుల మాట్లాడుతూ... ఒక సాధారణ ప్రీమియంతో అకాల మరణంలో కుటుంబానికి కోట్లలో భద్రత అందేలా టర్మ్ ఇన్సూరెన్స్ పనిచేస్తుంది అని అన్నారు. ప్రతి కుటుంబ నేత జీవిత భద్రతకు ఈ కాలంలో టర్మ్ బీమా తప్పనిసరి. ఈ ఉదాహరణ పాలసీ తీసుకున్న మూడేళ్లలో ఆక్సిడెంట్ ద్వారా మరణించిన వ్యక్తి కుటుంబానికి కోటి రూపాయల బీమా ఇవ్వడం జరిగింది, మీకు బీమా విషయంలో ఎలాంటి అపోహలు ఉన్న తొలగించడానికి మేము రెడీగా ఉన్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఎంప్లాయిస్ రాహుల్ వెంకటేష్, లీడర్స్ తానికొండ నాగేంద్ర రెడ్డి, కొచ్చెర్ల కమలరాణి, భూక్యా తారాప్రసాద్, దేవునూరి శివప్రసాద్, కొర్ర రాములు, ఆనంద్ వర్ధన్, అనిల్ శివలీల, జాడి సుమన్, నాగలక్ష్మీ, పావని, మహేష్ పాల్గొన్నారు. టర్మ్ పాలసీ గురించి అవగాహన పెంచేలా ఈ ఉదాహరణ నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.




## రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం దరఖాస్తుల ఆహ్వానం

**- సివిల్స్ లో ప్రిలిమ్స్ పాసైన తెలంగాణ అభ్యర్థులు అర్హులు**

**- ఈ నెల 23వ తేదీ నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకర ణ**

**- సింగరేణి సీఎండీ బలరాం వెల్లడి**

*కొత్తగూడెం, జూన్ 20 - ప్రభాతవార్త:*

దేశంలోనే ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ పరీక్షకు సన్నద్ధమవుతున్న తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు ఆర్థిక ప్రతిబంధకాలను తొలగించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనతో సింగరేణి కాలరీస్ రూపొందించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ శుక్రవారం పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇటీవల విడుదలై సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందించేందుకు ఈ నెల 23వ తేదీ నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సివిల్స్ ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులైన సింగరేణి కార్మికుల పిల్లలకు కూడా లక్ష రూపాయల చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం అందించనున్నట్లు వెల్లడించారు. సింగరేణి సామాజిక బాధ్యత నిధులతో గత ఏడాది ప్రారంభించిన ఈ పథకం మంచి ఫలితాన్ని ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో ఈ ఏడాది కూడా మరింత మందికి ప్రోత్సాహం అందించేందుకు దీన్ని కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. గత ఏడాది 140 మంది ప్రిలిమ్స్ పాసైన వారికి సాయం అందించగా.. 20 మంది మెయిన్స్ లోనూ ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని, ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారికి మరో లక్ష రూపాయల సాయం కూడా అందించామని, వారిలో ఏడుగురు సివిల్స్ లో సత్తా చాటారని వివరించారు. ఈ ఏడాది కూడా వీలైనంత ఎక్కువ మంది సివిల్స్ లో విజయం సాధించి రాష్ట్రానికి, దేశానికి సేవ చేస్తారన్న విశ్వాసంతో అర్హులైన తెలంగాణ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. అభ్యర్థులు సింగరేణి వెబ్ సైట్‌ను సందర్శించి ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సివిల్స్ మెయిన్స్ పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులకు ఇది ఒక గొప్ప అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## జీఎం కార్యాలయంలో యోగా బూట్ క్యాంపు

**- పాల్గొన్న ఏరియా జీఎం శాలెంరాజు**

*రుద్రంపూర్, జూన్ 20 - ప్రభాతవార్త:*

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వము, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థల నందు ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లల్లో యోగ బూట్ క్యాంపలను నిర్వహిస్తున్నారు. ఈ యోగ బూట్ క్యాంపలలో భాగంగా శుక్రవారం యోగ బూట్ క్యాంప్ నిర్వహణ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సిబ్బందితో నిర్వహించడం జరిగింది. ఈ యోగ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జీఎం మాట్లాడుతూ... ఈ యోగ క్యాంప్ నిర్వహణ యొక్క ముఖ్య ఉద్దేశం ఉద్యోగుల ఆరోగ్యపరమైన శ్రేయస్సు దృష్ట్యా రూపొందించబడ్డ ఈ శిక్షణా శిబిరాలు శారీరకమానసిక ప్రశాంతతకు, ధృఢతమును పెంపొందించడాన్ని తోడ్పడుతుందని, సంస్థ ఉద్యోగుల శ్రేయస్సును పెంపొందిస్తూ, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమే సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం అని అన్నారు, ఉద్యోగులందరూ యోగ ప్రాముఖ్యత తెలుసుకొని వారి యొక్క రోజువారి కార్యక్రమాలలో కొంత సమయమును యోగాకు కేటాయించి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఉద్యోగులకు తెలియజేశారు."యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాక, మానసిక స్థిరత్వాన్ని కలిగించే సాధనం. ఇది ఉద్యోగుల్లో ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంపొందించి, పనితీరును మెరుగుపరుస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం ఆఫీస్ పిట్ సెక్రటరీలు ఏఐటియుసి యూనియన్ కే.సౌజన్య, ఐఎన్టియుసి యూనియన్ సిహెచ్.సాగర్, పాటు ఎస్‌ఓటు జిఎం జివి.కోటిరెడ్డి, పద్మావతి ఖని ఏజెంట్ బి.రవీందర్, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, డీజీఎం(ఐఈడి) ఎన్.యోహాను, వివిధ విభాగాల అధిపతులు టి. సత్యనారాయణ, బి. మాధవ్, డివైపిఎం హరీష్ గోవర్ధన్, సీనియర్ పిఓలు మజ్జి మురళి, ఎండి. మతీన్ హుస్సేన్, అధికారులు రాధా నాగభూషణం, వి.మణి, ఉమామహేశ్వరి ఇతర ఉద్యోగులు, అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.




## ఏజెంట్ కు ఏ ఐ టి యు సి సన్మానం

*భూపాలపల్లి, జూన్ 20, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా లో నీ కేటీకే 5 ఇంక్లైన్ వన్ గ్రూప్ ఏజెంటు బదిలీపై వచ్చిన మాటూరి రవీందర్ ను గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి అధ్యక్షతన వారికి ఘనంగా చాలువతో సన్మానించి పూలవృక్షం ఇచ్చి సన్మానం చేయడం జరిగింది మర్యాదపూర్వకంగా కలిసి అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బ్రాంచ్ సహాయ కార్యదర్శి ఎండి ఆసిఫ్ పాషా, పి నారాయణమూర్తి, నాగేంద్రబాబు, వై ప్రకాష, శ్రీకాంత్ రెడ్డి, అఖిల్ , భీమ సుక్కన్న, పి సమ్మిరెడ్డి, ఎండి సర్వర్ మియా, జి సాంబయ్య, పి రాజయ్య, బి స దాకర్, జన్నరాజు తదితరులు పాల్గొన్నారు

## విప్లవ వీరుడికి అంతిమ వీడ్కోలు

**కంటతడి పెట్టిన కళాకారులపాటలు**

**వేలాదిగా తరలివచ్చిన జనం**

**హెర్పెక్కించిన వెలిశాల**

**అరుణాంజలి ఘటించిన ఎమ్మెల్యే**

*టేకుమట్ల జూన్ 20 ప్రభాతవార్త*

ఆంధ్ర, ఒడిశా సరిహద్దుల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా అడవి ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు గాజర్ల రవి అలియాస్ గణేష్ అభిమానులు, ప్రజా సంఘాలు, బంధుమిత్రులు కన్నీటి వీడుకోలు పలికారు. గణేష్ కు అంతిమ వీడుకోలు పలికేందుకు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్ర, ఒరిస్సా , మహారాష్ట్రలకు చెందిన ప్రజాసంఘాల నాయకులు, ప్రముఖులు, కళాకారులు వెలిశాల గ్రామానికి చేరుకోవడంతో వెలిశాల గ్రామం ఎర్రజనసముద్రముగా మారింది. గణేష్ పాత్రిదేహానికి పూలమాలవేసి అరుణాంజలి ఘటించారు. అంతిమయాత్రలో విప్లవ గీతాలు, విప్లవ నినాదాలతో విప్లవ పోరుగడ్డ వెలిశాల ఎరుపెక్కింది. విప్లవ యోధుడికి అడుగడుగునా జోహార్లు అర్పించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గాజర్ల రవి పార్థికదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు. అనంతరం మృతి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ నేత గాజుల రవి సోదరుడు మాజీ మావోయిస్టు నేత, ప్రస్తుత అధికార పార్టీ పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోకతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకొని ఓదార్చారు. రవన్న అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ తెలంగాణ తొలి స్పీకర్ మధుసూదనాచారి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొని నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంతిమయాత్రలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు, కళాకారులు, అమరవీరుల ఆత్మీయ బంధుమిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అంజమ్మ, ఉపాధ్యక్షురాలు శాంతి, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కామర గట్టయ్య, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వేములవాడ పట్టణంలో మినీ స్టేడియం పరిశీలన**

**వేములవాడ ప్రభాతవార్త:**



ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేములవాడ పట్టణం లో మినీ స్టేడియంను పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వం లభిస్తుందనీ తెలిపారు. మన ప్రాంతంలో అనేక మంది క్రీడాకారులకు నిలయంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీటవేస్తోందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పట్టణంలో ఇండోర్ స్టేడియం నిర్మాణం, చందుర్తి మండలం మూడపల్లి వద్ద మినీ స్టేడియం నిర్మాణం, సిరిసిల్ల పట్టణంలో మినీ స్టేడియంలో నిర్మాణం కోసం స్థల పరిశీలన చేయ్నడ జరిగిందన్నారు. ఎల్లపుడూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహారాలు ఉంటాయని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డి పోటీలు జిల్లా పరిదిలో తన వంతు ప్రోత్సాహకం ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాలకు పెద్ద పీట వేస్తన్నరని అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. క్రీడాకారులు జీవితంలో ఏమైనా సమస్యలు ఎదురైతే వాటిని ఎదుర్కొనే ధైర్యం ఎక్కువగా ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనీ క్రీడాకారులను వెలికి తీయడానికి సీఎం కప్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు బనకచర్ల పాపం టిఆర్ఎస్ ప్రభుత్వానిదనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గోదావరి జలాల వాటా విషయంలో అడ్డుకున్నది తామే అన్నారు. అబద్దాలు ఆడడంలో హరీష్ రావు దిట్ట, ప్రజలను తికమక పెడుతున్నారు. వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బనకచర్ల పాపం ఆనాటి కేసీఆర్ ధని 2016 సంవత్సరంలో కేంద్రంలో అపెక్స్ కమిటీ సమావేశానికి హాజరైంది కేసీఆర్, హరీష్ రావులే అన్నారు. మాజీ సిఎం కేసీఆర్ రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని అన్నది అబద్ధమా అని ప్రశ్నించారు. కెసిఆర్, జగన్ మోహన్‌రెడ్డి లు గోదావరి జిల్లాల విషయంపై నాలుగు సార్లు సమావేశం ఏర్పాటు చేసి గోదావరి జలాలను తీసుకెళ్లాలని చెప్పింది వాస్తవం కదా అన్నారు. 968 టీఎంసీలు గోదావరి జలాలు మా వాటా మాకు రావాలన్నారు. కాళేశ్వరం ను కేవలం తిగిలీ గా వాడుకొని, కాలేశ్వరం తో వారి కుటుంబం బాగుపడిందనీ కాళేశ్వరం ప్రాజెక్టు చుక్క నీరు వాడకుండానే దేశంలో అత్యధికంగా మన రాష్ట్రంలో మంచి పంటలు పండాయన్నారు. ఆంధ్రపదేశ్ కడుతున్న ప్రాజెక్ట్ లపై బీజేపీ వైఖరికి కిషన రెడ్డి సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు. శివ సేన రెడ్డి మాట్లాడుతూ తన స్పోర్ట్స్ చైర్మన్ గా నియామకం అయిన నాటి నుండి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గం లో మినీ స్టేడియాలో నిర్మాణం చేయవలసిందిగా కోరుతున్నారు. వారి కృషి ఫలితంగా నేడు వేములవాడ నియోజకవర్గం లో రెండు స్టేడియాలు మంజూరు అయ్యాయి. గత ప్రభుత్వం క్రీడాకారులను క్రీడలను ఏమాత్రం పట్టించుకోలేదు. వారు 10 సంవత్సరాల కాలంలో క్రీడలకు 400 కోట్లు కేటాయిస్తే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం లో11 నెలల్లోనే 800 కోట్లు కేటాయించడం జరిగినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో క్రీడా సామాగ్రిని అందుబాటులో ఉంచి గ్రామాల్లో నుంచి ఒలంపిక్ లో ఆడేలా మెరికల లాంటి క్రీడాకారులను తయారు చేయునున్నట్లు తెలిపారు.

# క్రీడలకు పెద్దపీట వేస్తున్న ప్రజా ప్రభుత్వ: రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి

**క్రీడలకు పెద్దపీట వేస్తున్న ప్రజా ప్రభుత్వం రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మూడపల్లి గ్రామంలో మినీ స్టేడియం నిర్మాణం కోసం స్థల పరిశీలన**

**చందుర్తి జూన్ 20 ప్రభాత వార్త :**



రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి శుక్రవారం చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో మినీ స్టేడియం కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దృఢత్వం లభిస్తుందనీ తెలిపారు, ఈ ప్రాంతం అనేక మంది క్రీడాకారులకు నిలయంగా మారిందన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీటవేస్తోందనిఅందులో భాగంగా వేములవాడ నియోజకవర్గ పరిధిలో మూడపల్లి గ్రామంలో 6 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు..వేములవాడ లో ఆగిపోయిన మినీ స్టేడియం పనులు, సిరిసిల్ల లో మినీ స్టేడియం నిర్మాణం కోసం భూమి సేకరణ పూర్తైందన్నారు.. ఎల్లపుడూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహారాలు ఉంటాయని అన్నారు.. రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డి పోటీలు జిల్లా పరిదిలో తన వంతు ప్రోత్సాహకం ఉంటుందన్నారు... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాలకు పెద్ద పీట వేస్తన్నరని అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. క్రీడాకారు లు జీవితంలో ఏమైనా సమస్యలు ఎదురైతే వాటిని ఎదుర్కొనే ధైర్యం ఎక్కువగా ఉంటుంద న్నారు.. సిరిసిల్ల ప్రాంతంలో మంత్రుల చేతుల మీదుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగ్నిదన్నారు.. గ్రామీణ ప్రాంతాల్లోనీ క్రీడాకారులను వెలికి తీయడానికి సీఎం కప్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. తను స్పోర్ట్స్ చైర్మన్ గా నియామకం అయిన నాటి నుండి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గం లో మినీ స్టేడియాలో నిర్మాణం చేయవలసిందిగా కోరుతున్నారని, వారి కృషి ఫలితంగా నేడు వేములవాడ నియోజకవర్గం లో రెండు స్టేడియాలు మంజూరు అయ్యాయన్నారు, గత ప్రభుత్వం క్రీడాకారులను క్రీడలను ఏమాత్రం పట్టించుకోలేదని, 10 సంవత్సరాల కాలంలో బీ ఆర్ ఎస్ క్రీడలకు 400 కోట్లు కేటాయిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో 11 నెలల్లోనే 800 కోట్లు కేటాయించడం జరిగినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో క్రీడా సామాగ్రిని అందుబాటులో ఉంచి గ్రామాల్లో నుంచి ఒలంపిక్ లో ఆడేలా మెరికల్ లాంటి క్రీడాకారులను తయారు చేయునున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఆర్డీవో రాధాబాయి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, సింగిల్ విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్ , నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ నాయకులు మ్యాకల గణేష్, గోట్టే ప్రభాకర్, బాణాల రవీందర్ రెడ్డి, చంటి దాసు, వట్టి మల్ల రవి, కనకరాజు, ఇందూరి మధు, దూది శ్రీనివాసరెడ్డి, సంతపురి బాలు, నేతికుంట జలపతి, ధర్మపురి శ్రీనివాస్, ముస్కు ముకుంద రెడ్డి, తాహాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ లో జరిమానా,జైలు శిక్షలు.

**వేములవాడ ప్రభాతవార్త:**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 28 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 28 మంది మందు బాబులకు జైలు శిక్షలు, జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని, ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వేములవాడ వార్త



## పెద్దమ్మ తల్లి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్

**వేములవాడ ప్రభాతవార్త:**



వేములవాడ పట్టణంలో మహాలక్ష్మీ వీధిలో ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అమ్మవారి దీవెనలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. అలాగే జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అమ్మవార్లను దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బైరి సతీష్, తోపాటు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి ప్రధానోపాధ్యాయుడు ప్రత్యేక కృషి

**చందుర్తి జూన్ 20 ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి ప్రధానోపాధ్యాయుడు కట్కూరి ముఖేష్ ప్రత్యేక కృషి చేస్తున్నారు, బాడిబాట కార్యక్రమంలో భాగంగా ముఖేష్ విద్యార్థుల సంఖ్యను పెంచారు, ప్రాథమిక పాఠశాల సనుగులలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముఖేష్ గ్రామంలోని గంగిరెద్దుల కాలనీ, గూడెం పిల్లల ఇంటింటికి తిరిగి వారిని తన ద్విచక్ర వాహనం పై పాఠశాలకు తీసుకురావడం పట్ల గ్రామస్తులు ముఖేష్ ను అభినందించారు.

## మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి ఎన్నారైల విరాళాలు

**చందుర్తి జూన్ 20 ప్రభాతవార్త**



చందుర్తి మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ సమీపంలో నిర్మిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి ఎన్నారైలు బుర్రి గణేష్, తిప్పని నరేష్, శ్రీకాంత్ తో పాటు పలువురు శుక్రవారం మూడు లక్షల 85,000 వేల రూపాయలను విరాళంగా అందజేశారు, ఇప్పటికే ఆలయ నిర్మాణానికి పెద్ద ఎత్తున విరాళాలు రాగా మిగులు పని కోసం ఎన్ఆర్ఐలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ నాయకులు షిరిడి మల్లేశం, పులి నారాయణ, లింగాల మల్లయ్య, రవీందర్ రెడ్డి, గుగ్గిల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ ను సద్విని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని రూరల్,ప్రభాతవార్త:



పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ క్యాంపు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం మంథనిమండలం బట్టు పల్లి గ్రామంలో నిర్వహించిన పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గిరిజనుల వికాసానికి సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం రూపొందించిందని అన్నారు. బటు ్టపల్లి గ్రామంలో ప్రత్యేక క్యాంపులో ప్రజల నుంచి ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, జన్ ధన్ బ్యాంక్ అకౌంట్ , నరేగా జాబ్ కార్డు, మొదలగు వివిధ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరించి అర్హులైన వారందరికీ అందిస్తామని అన్నారు. ప్రభుత్వానికి సంబంధించి ప్రతి కార్యక్రమం సాక్షి రేషన్ పద్ధతిలో గిరిజన ఆదివాసులందరికీ అందించేందుకు ప్రభుత్వం పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం అవగాహన క్యాంప్ ఏర్పాటు చేశామని, ప్రజలు ఈ క్యాంప్ ను వినియోగించుకుని ప్రభుత్వం అందించే వివిధ పథకాలకు తమ దరఖాస్తులను సమర్పించి అర్హులైన వారు లబ్ధి పొందాలని కలెక్టర్ కోరారు. పోడు భూముల పట్టాలు ఉన్న గిరిజన ఆదివాసీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇందిరా గిరిజన సౌర వికాసం పథకం కింద ఉచితంగా సౌర విద్యుత్ మోటార్, డ్రిప్ సౌకర్యం ఆరు లక్షల రూపాయలు ఖర్చు చేసి అందిస్తున్నారని, దీని కోసం కనీసం 5 ఎకరాల భూమి ఉండాలని, మన జిల్లాలో అంత విస్తీర్ణంలో ఒక్కరి దగ్గరే పోడు భూములు లేనందున, 2,3 గిరిజన రైతులు కలిసివస్తే సంయుక్తంగా 5 ఎకరాల బ్లాక్ తయారు చేసి ఈ పథకం వర్తింప చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధితఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని,ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం మంథని మండలంలోని పలు గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, మంథని లోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల బాలికలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బాలికలు,జే.బి.ఎస్ (జూనియర్ బాయ్స్ స్కూల్)లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలకు కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి బోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలకు వచ్చే పిల్లలందరికీ పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని అన్నారు. పిల్లల హాజరు రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు. మంథనిలో ఉన్న బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జే.బి.ఎస్ (జూనియర్ బాయ్స్ స్కూల్) లో కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్, టాయిలెట్స్ వంటి పనులు నెలన్నర రోజుల లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏఈ పీఆర్ అనుదీప్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సెమ్స్‌లో ప్రతిభ కనబరిచిన విశ్వభారతి విద్యార్థులు

గోదావరిఖని,ప్రభాతవార్త:







ఎన్టీపీసీ విశ్వభారతి విద్యా సంస్థల విద్యార్థులు సెమ్స్ నేషనల్ ఒలంపియాడ్ లో తమ ప్రతిభ కనబరిచారు. గత విద్యా సంవత్సరం జనవరిలో జరిగిన జాతీయ స్థాయి సెమ్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో ఎన్టీపీసీ విశ్వభారతి, రామగుండం నవోదయ హైస్కూల్, సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో విశ్వ భారతి విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు. 4వ తరగతికి చెందిన జి.సహస్ర నేషనల్ 1వర్యాంక్, 9వ తరగతికి చెందిన మేఘన 2వ ర్యాంక్, 5వ తరగతికి చెందిన బి.శ్రీసాయి రాష్ట్ర స్థాయిలో 1వ ర్యాంక్, 6వ తరగతికి చెందిన పి.హితేశ్వర్ రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ సాధించారు. నవోదయ పాఠశాల 4వ తరగతి విద్యార్థి పి.శ్రేయాంక్ రాష్ట్ర స్థాయి 3వ ర్యాంక్, 5వ తరగతికి చెందిన డి.దీక్షిత స్టేట్ 4వ ర్యాంక్, సెయింట్ జోసెఫ్ పాఠశాల 9వ తరగతి విద్యార్థి డి.రేశ్వంత్ స్టేట్ 3వ ర్యాంక్ సాధించారు. ఈ జాతీయస్థాయి ఒలంపియాడ్ ఫలితాలను సెమ్స్ కన్వీనర్ అరుకాల రామచంద్రా రెడ్డి హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యార్థులను విశ్వ భారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ శుక్రవారం అభినందించారు. కార్యక్రమంలో నవోదయ కరస్పాండెంట్ తిరుపతి గౌడ్, సెయింట్ జోసెఫ్ హెడ్మాస్టర్ నోయల్ జోసెఫ్, విశ్వ భారతి ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలోనే పిల్లల సమగ్ర అభివృద్ధి

గోదావరిఖని,ప్రభాతవార్త:



పిల్లలు విద్య, పోషణ పరంగా అంగన్‌వాడీలోనే సమగ్రంగా అభివృద్ధి చెందుతారని అంగన్‌వాడీ టీచర్ రమాదేవి అన్నారు. గోదావరిఖనిలోని సబ్ సెంటర్ 7 పరిధి అంగన్‌వాడీ సెంటర్‌లో శుక్రవారం అంగన్‌వాడీలో చేరిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఎగ్ బిర్యానీ వండి పెట్టారు. పోషక విలువల గురించి పిల్లల తల్లులకు వివరించారు. తల్లులు పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించాలని సూచించారు.

# మరుగుదొడ్లు ఉన్న సౌకర్యాలు సున్నా

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామ శివారులో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద మరుగుదొడ్లు ఉన్నప్పటికీ వాటికి నీటి సౌకర్యం లేక భక్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, స్థానిక నాయకులు వెంటనే స్పందించి నీటి సరఫరాను అందించాలని కోరుతున్నారు.

మంథని వార్త

# రెడ్డి చెరువు ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని వినతి

మంథని రూరల్ , ప్రభాతవార్త:



మంథని కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అనిల్ రెడ్డి గారికి కాకర్లపల్లి దళితులు దరఖాస్తు అందజేశారు మంథని శివారులోని సర్వే నెంబర్ 633 634 లో 16 ఎకరాల రెడ్డి చెరువు ప్రభుత్వ భూములు గత 50 సంవత్సరాల క్రితం నిరుపేద దళితులకు ప్రభుత్వం ఇచ్చిందని ఇట్టి భూములకు పట్టాలు ఇవ్వాలని అనేక సంవత్సరాలుగా దళితులు న్యాయపోరాటం చేస్తున్నారని అన్నారు భూభారతి చట్టం ప్రకారం పేదలకు అసైన్డ్ ప్రభుత్వ భూములను పంపిణీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాకర్లపల్లి గ్రామ దళితుల ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని రెడ్డి చెరువు ప్రభుత్వ భూములను దళితులకు ఇచ్చి పట్టాలు చేయాలని దరఖాస్తులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ కాకర్లపల్లి గ్రామ దళితులు గుండారపు శ్రీనివాస్ మంథని రామచందర్ బూడిద మధునయ గుండారపు భూమయ్య బోసిల్లి గట్టయ్య మంథని అశోక్ మంథని రాజశేఖర్ మంథని సమ్మయ్య శ్రీకాంత్ చంద్రమ్మ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలోని మాతశిశు ఆరోగ్యకేంద్రం లో ప్రసవసేవలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా వైద్య అధికారి డాక్టర్ జి అన్నా ప్రసన్నకుమారి

మంథని రూరల్ , ప్రభాతవార్త:



మంథని మాత శిశు ఆరోగ్య కేంద్రం లోని ప్ర సవ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి అన్నారు. శుక్రవారం మంథనిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రసూతి సేవల గురించి తెలుసుకొని సంతృప్తి వ్యక్తపరిచారు. మంథనికి చెందిన యం. గీత ప్రసూతి కొరకు ఆసుపత్రి యందు అడ్మిట్ అయి ఉన్నారు. వీరు సాయంత్రం ప్రసూతి అయ్యే అవకాశం ఉన్నదని అన్నారు. ఈ కేంద్రం నందు గైనకాలజిస్ట్ డాక్టర్ బి. సోని ఉదయం9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటారని అన్నారు. కావున ప్రజలు ఈ కేంద్రం యందలి ప్రసూతి సేవలు వినియోగించుకోవాలని, కాన్పు చేయించుకొనుటకు రావాలని ఈ సందర్భంగా కోరారు.

# నేడు ఆర్జీ 1లో యోగా దినోత్సవ వేడుకలు

గోదావరిఖని,ప్రభాతవార్త:

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో నేడు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జీఎం డి.లలిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జీఎం కాలనీ గ్రౌండ్‌లోని గోదావరి కళా ప్రాంగణంలో ప్రధాన వేడుకలను సామూహిక యోగాసనాలను చేపట్టడం జరుగుతుందని, అదేవిధంగా ఆర్జీ 1 ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లలో మొదటి షిఫ్ట్‌లో సామూహిక యోగాసనాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం. మూడేళ్లుగా నిత్య యోగా సాధన. నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

ధర్మపురి, ప్రభాతవార్త:

ప్రస్తుత సమాజంలో ప్రజలు అధిక సంఖ్యలో తీరిక లేకుండా బిజీగా ఉంటూ తమ జీవితాన్ని గడుపుతూ, వ్యాయామానికి సమయం కేటాయించకుండా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న తరుణంలో ధర్మపురి కి చెందిన నిత్య యోగా కమిటీ సభ్యులు గత మూడు సంవత్సరాల నుండి ప్రతిరోజు నిత్య యోగా సాధన చేస్తూ స్థానికులకు ఆదర్శంగా నిస్తున్నారు.సాధారణంగా యోగా గురుజీలు యోగా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చిన కొద్ది రోజులు మాత్రమే యోగ సాధన చేస్తుంటారు. యోగ శిక్షణ ముగిసిన తర్వాత యోగా చేయడం మానేస్తుంటారు. అందుకు భిన్నంగా ధర్మపురి కి చెందిన కొందరు యోగా సాధకులు ఒక కమిటీగా ఏర్పడి గత మూడు సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా యోగా సాధనను కొనసాగిస్తున్నారు.గత కొన్ని ఏళ్ల క్రితం వివిధ ప్రాంతాలకు చెందిన యోగా గురూజీలు శీతాకాలల్లో యోగా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి 10 రోజుల పాటు శిక్షణ ఇస్తూ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. శిక్షణ ముగిసిన తర్వాత కొందరు సాధన చేయడం మానేయగా సుమారు 30 మంది సభ్యులు నిత్య యోగ సాధన కమిటీగా ఏర్పడి మూడేళ్ళుగా క్రమం తప్పకుండా యోగా సాధన చేస్తున్నారు. కమిటీ



సభ్యుల్లో ఇద్దరు లేదా ముగ్గురు ఇన్స్ట్రక్టర్లుగా వ్యవహరిస్తూ శిక్షణను కొనసాగిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 5.30 గం. నుండి 7.00 గం. వరకు సాధన చేస్తుండగా ప్రాణాయామం, వివిధ రకాల ఆసనాలు, సూర్య నమస్కారాలు, ధ్యాన సాధన చేస్తున్నారు. ఇట్టి యోగ సాధనలో ఇన్స్ట్రక్టర్లు గా వ్యవహరించిన ఇద్దరు సభ్యులు ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్ డిపార్ట్మెంట్ లో యోగ ఇన్స్ట్రక్టర్లుగా ఎంపికయ్యారు. శనివారం నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల కోసం కమిటీ సభ్యులు ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు.

**యోగా సాధకుడిగా ప్రారంభించి ఇన్స్ట్రక్టర్ గా ఎంపికయ్యాను. పెద్ద శివకుమార్. (యోగా ఇన్స్ట్రక్టర్)**

గతంలో యోగా గురూజీలు యోగా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసిన సమయంలో యోగా సాధకుడిగా వెళ్ళాను. తదుపరి నిత్య యోగ సాధన కమిటీ ఏర్పాటు చేసుకొని ప్రతిరోజు సాధన చేస్తున్నాం. నిత్య సాధనలో ఇన్స్ట్రక్టర్ గా వ్యవహరించడంతో ఆయుష్ డిపార్ట్మెంట్ లో యోగ ఇన్స్పెక్టర్ గా ఎంపికయ్యాను.

**ప్రతిరోజు యోగా సాధన చేస్తాం. గొల్లపల్లి సుమలత. (యోగా ఇన్స్ట్రక్టర్)**

నిత్య యోగ కమిటీలో ఇన్స్ట్రక్టర్ గా ఉంటూ, సభ్యులతో కలిసి ప్రతిరోజు యోగా చేస్తుండడంతో,నిత్య జీవితంలో యోగా ఒక అలవాటుగా మారింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్ డిపార్ట్మెంట్ లో ఇన్స్ట్రక్టర్ గా ఎంపికయ్యాను.

**మూడేళ్లుగా సాధన చేస్తున్నాం. రంగ శంకరయ్య. ( నిత్యసాధకులు )**

గత మూడు సంవత్సరాలుగా యోగ కమిటీ సభ్యులందరం కలిసి తమ ఇంటి వద్ద యోగా సాధన చేస్తున్నాం.నిత్య యోగా సాధనతో వృద్ధాప్యంలో సైతం ఆరోగ్యంగా ఉండవచ్చు. యోగా సాధన తో సంపూర్ణ ఆరోగ్యం. సంగి మంజుల. ( యోగా నిత్య సాధకురాలు)ప్రతిరోజు కొంత సమయం యోగా సాధన కోసం కేటాయిస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది. నిత్య యోగా సాధనతో సంతోషంగా ఉండగలుగుతున్నాను.

## ఓదెల మల్లన్నకు ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ గడ్డం వంశీ

ఓదెల, ప్రభాతవార్త :



పెద్దపెల్లి జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఎంపీ వంశీకి ఆలయ అర్చకులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు .అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సాంప్రదాయంగా ఆలయ ఈవో బి సదయ్య ఎంపీ వంశీకృష్ణను సన్మానించి చిత్రపటాన్ని అందజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజల గుండెల్లో కాక ఉన్నారని ఈ ప్రాంత ప్రజలకు సేవ చేస్తూ ముందుకు సాగుతామని అన్నారు .ఓదెల మల్లన్న ఆలయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి చర్చిస్తామని హామీ ఇచ్చారు.తాను తన తండ్రి మంత్రి వివేక్ పెద్దపల్లి ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తామని , ఎంపీ ఫండ్స్ నుండి ఆలయనికి నిధులు మంజూరు చేస్తామని అలాగే రైల్వే స్టేషన్ అభివృద్ధి , పలు రైలు ఆగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ , మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య,అల్లం సతీష్ , పచ్చిమట్ల శ్రీనివాస్ , గోశిక రాజేశం బండి సది ,వంగ రవీందర్ ,సతురి రవి , వెంకట్ రెడ్డి , సురేష్ , గుండేటి రాహుల్ , ప్రభకర్ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం దరఖాస్తుల ఆహ్వానం

**ఈ నెల 23వ తేదీ నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ**

**సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం**

గోదావరిఖని, ప్రభాతవార:

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనతో సింగరేణి రూపొందించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నట్లు సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరామ్ శుక్రవారం పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇటీవల విడుదలైన సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు



ప్రోత్సాహకాన్ని అందించేందుకు ఈ నెల 23వ తేదీ నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సింగరేణి సంస్థ సిఅండ్ఎండి ఎన్.బలరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సివిల్స్ ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులైన సింగరేణి కార్మికుల పిల్లలకు కూడా రూ.లక్ష చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం అందించనున్నట్లు వెల్లడిరచారు. సింగరేణి సామాజిక బాధ్యత నిధులతో గత ఏడాది ప్రారంభించిన ఈ పథకం మంచి ఫలితాన్ని ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో ఈ ఏడాది కూడా మరింత మందికి ప్రోత్సాహం అందించేందుకు దీన్ని కొనసాగిస్తున్నట్లు వెల్లడిరచారు. గత ఏడాది 140 మంది ప్రిలిమ్స్ పాసైన వారికి సాయం అందించగా.. 20 మంది మెయిన్స్ లోనూ ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని, ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారికి మరో లక్ష రూపాయల సాయం కూడా అందించామని, వారిలో ఏడుగురు సివిల్స్‌లో సత్తా చాటారని వివరించారు. ఏడాది కూడా వీలైనంత ఎక్కువ మంది సివిల్స్‌లో విజయం సాధించి రాష్ట్రానికి, దేశానికి సేవ చేస్తారన్న విశ్వాసంతో అర్హులైన తెలంగాణ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. అభ్యర్థులు సింగరేణి వెబ్ సైట్ ను సందర్శించి ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సివిల్స్ మెయిన్స్ పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులకు ఇది ఒక గొప్ప అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయ నపిలుపునిచ్చారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను సన్మానించిన మైనారిటీ నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్‌ను శుక్రవారం ఆయన నివాసంలో పెద్దపల్లి మైనార్టీ నాయకులు మీర్జా అహ్మద్ బేగ్, మీర్జా మోహిద్ బేగ్, కాంగ్రెస్ నాయకులు మమ్మద్ ఖాజా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలోని మైనార్టీల అభ్యున్నతికి, విద్య, యువత నైపుణ్యానికి సహకరించాలని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మైనార్టీ గురుకులాల పాఠశాలలో మెరుగైన సదుపాయాలను కల్పించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు

# ధర్మపురి వార్త

## ఆస్పత్రుల భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

ధర్మపురి,ప్రభాతవార్త:



రోగులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు సామాజిక ఆరోగ్య కేంద్రం తో పాటు మాత శిశు ఆరోగ్య కేంద్రంలో చేపడుతున్న భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.ధర్మపురి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, మాత శిశు ఆరోగ్య కేంద్రంలో చేపడుతున్న భవన నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాంపౌండ్ వాల్ పనులతో పాటు ప్లంబింగ్, విద్యుత్ పనులు తొందరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక ఇంచార్జ తహసిల్దార్ సుమన్, ఎంపీడీవో రవీందర్, సిబ్బంది ఉన్నారు.

## అంగన్వాడి పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

**ఆటపాటలతో చిన్నారులకు విద్యను అందించే నిలయం**

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని రాజారాంపల్లి అంగన్వాడీ కేంద్రం 01, పరిధిలోని అంగన్వాడీ పాఠశాల ఉపాధ్యాయురాలు మంతెన రజిత ఆధ్వర్యంలో శుక్రవారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం సమక్షంలో అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్య నేర్పిస్తున్నామని, పలు కార్యక్రమాల పట్ల తల్లులకు పూర్తి అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుందని అలాగే అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకర వాతావరణంలో ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల లోపు వయసు గల పిల్లలను చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ ,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, వనిత,లత,అరుణశ్రీ, లింగయ్య,కారోబార్ హరీష్,ఆశా వర్కర్ లు జమున,విమల,విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులతో అవస్థలు-ప్రైవేటు పాఠశాలల ఇష్టారాజ్యం

-ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు లక్షలలో ఫీజులు
- ఒక్కొక్క పాఠశాలకు ఒక్కొక్క రకం ఫీజులు - జిల్లాలో 276 ప్రైవేట్ స్కూల్స్
- కరువైన అధికారుల నియంత్రణ - లబో దిబో మంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:(

ప్రైవేట్ పాఠశాలల్లో ఇష్టా రాజ్యాంగ అధిక ఫీజులు వసూలు చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారు.ప్రభుత్వం గురుకుల పాఠశా లలు కస్తూరిబా, బీసీ వెల్ఫేర్, మైనార్టీ తదిత పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధిస్తారని వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలలో జాయిన్ చేస్తుండగా ఇదే అదునుగా ప్రైవేటు పాఠశాలలు ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తూ లక్షలలో ఫీజులు దండుకోవడంతో ఈ వ్యవహారాన్ని ని నియంత్రించే వారే లేర అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారుఎక్కువ శాతం విద్యార్థులను వారి తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలో జాయిన్ చేయడానికి మొగ్గచూపడంతోదీనిని ప్రైవేటు యాజమాన్యాలుసొమ్ము చేసుకుంటున్నాయి. ఇష్టానుసారంగాఫీజులు పెంచుతుండడంతో సామాన్య, మధ్యతగతి కుటుంబాలు భయాందోళనకు గురవుతు.జగిత్యాల జిల్లాలో జగిత్యాల కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి ఐదు మున్సిపాలిటీలు ఉండగా 20 మండలాలు ఉన్నాయి. జిల్లాలో 276 ప్రైవేట్ పాఠశాలలు ఉండగా, బీర్పూర్ మండలంలో 4, భీమారంలో 3, బుగ్గారంలో 6 ధర్మపురిలో 16 ఎండపల్లిలో 2, గొల్లపల్లిలో 4 ఇబ్రహీంపట్నంలో 12 జగిత్యాలలో 67 జగిత్యాల రూరల్ లో 7, కథలాపూర్ లో 10 కొడిమ్యాలలో 8 కోరుట్లలో 44 మల్లాపూర్లో 10 మల్యాల లో 19 మేడిపల్లిలో 4 మెట్పల్లిలో 36 పెగడపల్లిలో 4 రాయికల్లో 15, సారంగాపూర్ లో 3 వెల్గటూర్లో 2 పాఠశాలలు ఉన్నాయి.కాగాప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలోఇంగ్లిష్ మీడియంలో లేకపోవడంతో అధిఫీజులు చెల్లించయినా తమ పిల్లలనుప్రైవేట్కే పంపిస్తున్నారు. ఎల్కేజీకేఫీజులు 30 వేల నుండి మొదలు కాగా ఒకటో తరగతి నుంచిపదో తరగతి వరకు రూ. లక్షల్లోఫీజు చెల్లించాల్సి వస్తోంది. వీటికితోడు బుక్కులు, టై, షూస్,యూనిఫాం ఖర్చులు అదనం.మధ్యతరగతి కుటుంబాల్లోఆందోళన..

.ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు చూసి మధ్యతగతి కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి. ఒక స్కూల్ ఫీజే కాకుండా పుస్తకాలు, పిల్లలకుయూనిఫాంలతోపాటు, టై, బెల్ట్, షూలు కూడాయాజమాన్యాలే విక్రయిస్తూ వాటికి కూడా సపరేట్గా వసూలు చేస్తున్నారు. చిన్నపాటి ఉద్యోగాలుచేసుకునే వారికి ఫీజులు కట్టాలంటేనే భయాందోళనకు గురవుతున్నారు. కొంత మంది అప్పులు చేసి మరీ చదివిస్తున్నారు. కూలీల మొదలుకొని మధ్యతరగతి వారు కూడా ప్రైవేటు ఉద్యోగుపిల్లలుకూడా ఎక్కువగాప్రైవేటు పాఠశావైపే మొగ్గ చూపుతున్నారు. పిల్లభవిష్యత్ కోసం అంటూతల్లిదండ్రులు కూడా ఎంఫీజులైనా భరించి చెల్లిస్తున్నారు.ఆకర్షణీయమైన పేర్లు..జిల్లాలోని పలు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పిల్లల తల్లిదండ్రులను ఆకట్టుకునేలావివిధ సిలబస్ అంటూ మభ్యపెడుతున్నారు.కొన్ని స్కూళ్లకు ఎలాంటి అనుమతులు లేకున్నాఈ టెక్నో, ఐఐటీ అని, డీజీ, కంప్యూటర్, కొత్త కొత్త పేర్లతోఫ్లెక్సీలు బోర్డులు ఏర్పాటు చేస్తూ ప్రచారాలు చేస్తు అత్యధిక ఫీజు వసూలు చేస్తున్నారు.

ఆకర్షణీయమైన రూపంలో ప్రింట్ చేసిన బ్రోచర్లో ఉపాధ్యాయులను ఇంటింటికీ పంపిస్తూ..ప్రచారం చేస్తూ స్కూళ్లలో జాయిన్ చేసుకుంటున్నారు.వసతులు అంతంతే..జిల్లాలోని కొన్ని పాఠశాలలో వసతులు కూడాఅంతమాత్రంగానే ఉంటున్నాయి. కొందరుసిటీ మధ్యలో ఏర్పాటు చేయగా.. కొందరుశివారు ప్రాంతాల్లో ప్రైవేటు భవనాలను అద్దెకుతీసుకుని, కొత్త వాటిని నిర్మిస్తూ పాఠశాలలు కొనసాగిస్తున్నారు. ఇరుకుఇరుకు గదుల్లోనే క్లాసులు చెబుతున్నారు. కొన్నిస్కూళ్లలో



ఏకంగా సెల్లార్లోనే ఎా ం.ా ల ు బోధిస్తున్నారంటే వారి తీరును అర్థం చేసుకోవచ్చు. కొన్ని పా ం॰ శా ల లో వి ద్యా ర్థు ల ను నిబంధనలకు విరుద్ధంగా 30 ,35, 40 మంది పైననే గదులలో ఉంచి విద్యాబోధన చేస్తున్నారు. అంతేకాకుండా స్కూలు యజమాన్యాలు స్కూల్ బస్సులు ఆటోలు వ్యాన్లలో తరలిస్తూ వాటికి అధిక మొత్తంలో డబ్బులు చెప్పి వసూలు చేస్తున్నారుఫైర్‌సేఫ్టీగానీ, ప్లే గ్రౌండ్లానీ, ఇతరత్రా వసతులుఏమీ ఉండకున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సంబంధిత అధికారులు జిల్లాలో ఉన్న ప్రైవేటు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఫీజులు పాటు పాఠశాల గదులలో నిబంధనలకు మించి విద్యార్థులు ఉండకుండా చూడాలని ప్రభుత్వానిబంధన ప్రకారం టీచర్లను నియమించుకునేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారుప్రతి పాఠశాల గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేసుకోవాలి.ప్రభుత్వ నిబంధనలు పాటించాలి కే రాము జిల్లా విద్యాధికారి, జగిత్యాల జిల్లా..జిల్లాలో ఉన్న 276 ప్రైవేట్ పాట శాలల యజమాన్యాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేసుకొని జీవో ఎంఎస్ నెంబరు 1 ప్రకారం సమావేశాలు ఏర్పాటు చేసుకొని పాఠశాలలో ఫీజులు ఎంతవరకు తీసుకోవాలని నిర్ణయం తీసుకొని ఆ ఫీజుల పట్టిక పాఠశాల లో బోర్డు ఏర్పాటు చేసి నమోదు చేయాలని ప్రభుత్వాన్ని బంధాలను ప్రకారం పాఠశాలలు నిర్వహించాలని, నిబంధనలను వ్యతిరేకంగా పాఠశాలలు నిర్వహిస్తే వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు

# పాఠశాలలో మౌలిక వసతులు త్వరగా పూర్తి చేయాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గ్రామపంచాయతీ భవనాలతో పాటు పాఠశాలలో మౌలిక వసతుల పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారుఈ పి ఆర్. ఈ జీ ఎస్ ,డీఈవో, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ .శుక్రవారం రోజున జగిత్యాల్ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ఈ పి ఆర్ ఇంజనీరింగ్ పంచాయతీరాజ్ డి ఆర్ డి ఓ ఈ జి ఎస్ డి ఓ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. జిల్లాలోని గ్రామపంచాయతీ భవనాలు టాయిలెట్స్ వంట గదుల పెండింగ్.పనులపై ఈనెలాఖరులోగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ



కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతా డి ఆర్ డి ఓ రఘువరన్ ఈ పి ఆర్ అధికారి లక్ష్మణ్ రావు హౌసింగ్ పీడీ ప్రసాద్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు





## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 41వ వార్డు లో 25 లక్షలతో సీసీ రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ .మాట్లాడుతూ జగిత్యాల పట్టణం లో అభివృద్ధి పనులు నాణ్యతతో జరుగుతున్నాయి..నాణ్యత లేని రోడ్ల చేపడితే చర్యలు ఉంటాయి.36 కోట్ల తో అమృత్ కార్యక్రమం లో భాగంగా తాగు నీటి పనులు జరుగుతున్నాయి ప్రజల సహకారం తో పట్టణం అభివృద్ధి సాధ్యం.ముఖ్యమంత్రినీ కోరగానే 70 కోట్ల నిధులు జగిత్యాల పట్టణానికి మంజూరు..50 కోట్లు పట్టణానికి 20 కోట్లు విలీన ప్రాంతాలకు మంజూరు. గతంలో ఎన్నడు లేని విధంగా ప్రతి వార్డు లో 2కోట్ల తో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.పట్టణ పచ్చదనం, పారిశుధ్యం ప్రజల సహకారం తప్పనిసరి.జగిత్యాల అభివృద్ధి కి అధికారుల బాధ్యత కూడా ఉండాలి.లే అవుట్ లు లేకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టరాదు అన్నారు.అర్హులు అందరికీ డబల్ బెడ్ రూం, ఇందిరమ్మ ఇళ్లు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్, ఏవో శ్రీనివాస్, ఏయి శరన్,బాలే శంకర్,రాజ్ కుమార్,రాజు,మాజీ కౌన్సిలర్ లు, మున్సిపల్ సిబ్బంది,వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల పట్టణంలో తప్పిన ప్రమాదం



జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..

మద్యం మత్తులో కారు ను నడిపిన యువకుడు, అతి వేగంతో జగిత్యాల పట్టణం బైపాస్ రోడ్డులోని సాయిబాబా ఆలయం వద్ద డివైడర్ వద్ద చెట్టును ఢీకొట్టింది.ఎదురుగా రాకపోవడంతో ప్రమాదం తప్పింది., కారు డ్రైవ్ చేస్తున్న యువకునికి గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు.

## వైభవంగా సుదర్శన హోమములు

మేళ్లచెరువు జూన్ 20 ప్రభాతవార్త

మండలంలోని కందిబండ గ్రామంలో శ్రీభూనీళ సమేత శ్రీచెన్నకేశవస్వామి ప్రతిష్ట, బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం 16 రోజుల పండుగను సుదర్శన హోమములు, సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతములు, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, కలశస్నపన, పంచసూక్తాలతో అభిషేకములు, అష్ట దిక్పాలకుల పూజలు, నవగ్రహ ఆరాధనలు, పూర్ణాహుతి, నీరాజన మంత్రపుష్పములు, బొడ్రాయి వద్ద జలాభిషేకములు, దైవనామ స్మరణ భజనలు, గుడి సే వలు, విశేష అర్చనలు, పూజలు, పలు సాంస్కృతిక కార్య క్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో కొంకపాక సుబ్రహ్మణ్యశర్మ,బొర్రా వాసు దేవాచార్యులు, వెంకట గోపాలాచార్యులు, తిరునగరు శ్రీనివాసాచార్యులు,కేశవాచార్యులు, నర్సింహాచార్యులు,రొంపిచర్ల కృష్ణమాచార్యులు,గుంటూరు పవనాచార్యులు, గాయం గోపిరెడ్డి,పత్తిపాటి నాగిరెడ్డి,భూదాటి వెంకటరెడ్డి,పొనగండ్ల వీరారెడ్డి,పేరం వెంకటప్పారెడ్డి,పొనగండ్ల మహేంద్రరెడ్డి,పులిగండ్ల నాగేశ్వరరావు,పత్తిపాటి శ్రీనివా సరెడ్డితోపాటు కందిబండ చెన్నకేశవ డెవలప్‌మెంట్ సొసైటి సభ్యులు,బొడ్రాయి ప్రతిష్ట కమిటి సభ్యులు,భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు